# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 237, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 10 - నవంబర్ - 2024


## 'డాన్' ట్రంప్ రిటర్న్స్ : భారత ఐటీ కంపెనీలకు మళ్లీ మంచిరోజులు..?




న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన వెంటనే.. భారత స్టాక్ మార్కెట్లు పుంజుకున్న సంగతి తెలిసిందే. ముందుగా ఐటీ స్టాక్స్ బాగా రాణించాయి. నవంబర్ 6వ తేదీ ఈ స్టాక్స్ 4 శాతం వరకు పెరిగాయి. ముఖ్యంగా ఈ కంపెనీల క్లయింట్స్ యూఎస్‌లో ఉన్న నేపథ్యంలో.. ఆదాయం డాలర్లలో వస్తుంది. డాలర్ పుంజుకోవడంతో

మిగతా..2లో

## తిరుమల : 15వ తేదీన కార్తీక పౌర్ణమి

# పర్వదినాన అన్నాభిషేకం




తిరుమల : అసలే కార్తీకమాసం. ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఎక్కడ చూసినా ఓంకార నాదం వినిపిస్తోంది. అందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమలకు కూడా భారీగా భక్తులు చేరుకుంటున్నారు.

## హర్యానా తరహాలోనే మహారాష్ట్ర కూడా మాదే- 3 రాష్ట్రాలు కాంగ్రెస్ ఏటీఎంలన్న మోడీ..!




ఢిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ఇదే క్రమంలో నాందేడ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రధాని మోడీ.. కాంగ్రెస్ పార్టీతో పాటు గాంధీ కుటుంబంపై నిప్పులు చెరిగారు. హర్యానా తరహాలో మహారాష్ట్రలోనూ ప్రజలు తమను గెలిపిస్తారని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబం మూడు రాష్ట్రాల్ని ఏటీఎంలుగా మార్చుకుందని



## మోడీ మాత్రమే గర్వంగా ఉన్నారు బీసీలు మాత్రం గర్వంగా లేరు

### "బీసీ ప్రధాని ఫాయిదా కుచ్ నహీ" : షర్మిల కొత్త డిమాండ్..

విజయవాడ : వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్‌పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అసెంబ్లీకి వెళ్లలేకపోతే జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాకుండా జగన్‌కు అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేదని ఆమె విమర్శించారు. అలాగే ప్రధాని మోదీపై కూడా విమర్శలు గుప్పిస్తూ ఓ ట్వీట్ వదిలారు.షర్మిల చేసిన ట్వీట్‌లో..

మిగతా..2లో

## 95 సీఎం అంటే ఏంటో ఇంకా

# కొంతమందికి అర్థంకావడంలేదు!



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ లో వచ్చారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు... సోషల్ మీడియా పోస్టుల అంశంపై స్పందించారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం... ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. నేను ఒక నిర్ణయం తీసుకున్నానంటే ఎంత కఠినంగా ఉంటానో మీకు తెలుసు... 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థం కావడంలేదు... అప్పటికింకా వీళ్లు పుట్టి ఉండరు... ఒకవేళ పుట్టినా గోలీలు ఆడుకుంటూ ఉంటారు... అందుకే 1995 సమయంలోని కాక వీళ్లకు తెలియదు అని వ్యాఖ్యానించారు. రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. "తల్లి, చెల్లి అంటే ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి జగన్. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. అయితే మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. రౌడీలు, గూండాల ఆటలు నా దగ్గర సాగవు. సోషల్ మీడియాలో

## శ్రీశైలంలో చంద్రబాబు కార్యక్రమం సీప్లేన్ ప్రాజెక్టు గురించి మాట్లాడిన సీఎం పనిలోపనిగా సోషల్ మీడియా పోస్టుల అంశంపై స్పందన

ఇష్టానుసారం అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని గుర్తించాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వదిలిపెట్టేది లేదు" అని స్పష్టం చేశారు. అంతకుముందు, సీప్లేన్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు. సీప్లేన్ అనేది ఒక వినూత్న కార్యక్రమం అని తెలిపారు. విజయవాడ నుంచి శ్రీశైలంకు 40 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు. "శ్రీశైలం... భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారు స్వయంభువుగా వెలిసిన పుణ్యక్షేత్రం.

మిగతా..2లో

## సీ ప్లేన్, బోట్లు, రోడ్డు రవాణా లింక్ చేయాలి.. అధికారులతో సీఎం..



శ్రీశైలం: విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య సీ ప్లేన్ సేవలను లాంఛనంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు.. మరికొందరు ప్రజాప్రతినిధులు.. అధికారులతో కలిసి సీ ప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్లారు.. అయితే, సీప్లేన్ పై అధికారులు, ప్రజా ప్రతినిధులతో పిచ్చాపాటిగా మాట్లాడారు సీఎం చంద్రబాబు.. రాబోయే రోజుల్లో రెండు, మూడు విమానాలు వచ్చే అవకాశం ఉందన్నారు.. పచ్చదనం, జలాల మధ్య శ్రీశైలంలో సీ ప్లేన్ చాలా అందంగా ఉందన్న ఆయన.. భారత్ లో మార్కెటింగ్ చేసుకోలేకపోతున్నాం అన్నారు.. అయితే, సీ ప్లేన్, బోట్లు, రోడ్డు రవాణాను లింక్ చేస్తేబాగుంటుందన్నారు సీఎం చంద్రబాబు.. శ్రీశైలంలో ఎంత భూమి అందుబాటులో ఉందని వివరాలు తెలుసుకున్నారు సీఎం చంద్రబాబు.. అయితే, 5 వేల ఎకరాలు ఉందని సమాధానం చెప్పారు అధికారులు.. ఇక, శ్రీశైలం సీ ప్లేన్ దిగే ప్రాంతంలో ఎస్కలేటర్ ఏర్పాటు చేస్తే పర్యాటకులకు బాగుంటుందని పేర్కొన్నారు.. రోప్ వే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు.. అయితే, రోప్ వేలో 4 క్యాబిన్ లు వున్నాయని కలెక్టర్.. సీఎంకు వివరించారు.. పాతాళ గంగ మట్టి రోడ్డు వివరాలను కూడా అడిగిన తెలుసుకున్నారు సీఎం చంద్రబాబు.. ఇక, విజయవాడ నుంచి సీ ప్లేన్‌లో శ్రీశైలం చేరుకున్న ఆయన.. రోప్ వేలో పాతాళ గంగ నుంచి శ్రీశైలం చేరుకున్నారు.. ఇక, శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న తర్వాత.. తిరిగి విజయవాడకు సీ ప్లేన్‌లో వెళ్లనున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు..








## భవిష్యత్తులో ఇజాలన్నీ పోయి టూరిజం ఒక్కటే ఉంటుంది: చంద్రబాబు

అమరావతి: భవిష్యత్తులో ఇక ఏ ఇజమూ ఉండదని, టూరిజం ఒక్కటే ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని పున్నమి ఘాట్- శ్రీశైలం మధ్య సీప్లేన్ సర్వీసును చంద్రబాబు ప్రారంభించనున్నారు. అనంతరం పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్రమంత్రులతో కలిసి అందులో ప్రయాణిస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

మిగతా..2లో



## రాష్ట్రానికి పెనుముప్పుగా మారిన డ్రగ్స్.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్!

డ్రగ్స్ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించిన పవన్

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపణ

ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందంటూ ట్వీట్

కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

## ప్రధాని మోడీ : విపక్ష కూటమి

# 'మహా వికాస్ అఘాడి' పై విమర్శలు




మహారాష్ట్ర : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా ధులేలో ప్రధాని మోడీ శుక్రవారం మాట్లాడుతూ..మహారాష్ట్రలోని విపక్ష కూటమి 'మహా వికాస్ అఘాడి' పై విమర్శలు గుప్పించారు. ఎంవీఏను చక్రాలు, బ్రేకుల్లేని బండిగా పోల్చారు. తప్పుడు పాలన, ప్రజలను దోపిడీ చేయడమే ఆ కూటమి ప్రధాన దఉద్దేశమని అన్నారు. వారి (విపక్షాలు) లక్ష్యం ఒకటే. ప్రజలను లూటీ చేయడం. దేశంలోని గిరిజన తెగల మధ్య చీలికలు తేవడమే కాంగ్రెస్ ఎజెండా. మతపరమైన సంస్థలతో కలిసి కాంగ్రెస్ సాగిస్తున్న కుట్ర దేశ విభజనకు దారితీస్తుంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటరిరిలను ఒకరిపై మరొకరిని కాంగ్రెస్ రెచ్చగొడుతోంది. ఇండియాలో ఇంతకంటే పెద్ద కుట్ర ఉండదు. ప్రజలంతా ఐకమత్యంతో బలంగా ఉండాలి. ఐకమత్యమే మహాబలం. ఇది అందర్నీ ఏకతాటిపై ఉంచుతుంది అని మోడీ పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం చేస్తున్న

మిగతా..2లో

## 'డాన్' ట్రంప్ రిటర్న్స్ : భారత ఐటీ కంపెనీలకు మళ్లీ మంచిరోజులు..?

మొదటి పేజి తరువాయి

ఈ స్టాక్స్ పెరిగాయి. ఇప్పుడు ట్రంప్ హయాంలో భారత ఐటీ రంగం మరింత వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా పలు కీలక ఆర్థికపర నిర్ణయాలు కూడా దేశీయ స్టాక్ మార్కెట్లు సహా ఐటీ కంపెనీలపై ప్రభావం చూపుతాయని చెప్పొచ్చు. ముఖ్యంగా ఐటీ సంస్థలపై ఈ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటుంది. అమెరికా మార్కెట్లు.. ఫెడ్ వడ్డీ రేట్లు.. సంబంధిత అంశాలు భారత ఐటీ కంపెనీలపైనా ఎఫెక్ట్ చూపిస్తాయి. ఇప్పుడు.. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల తర్వాత కూడా మనం ఇదే గమనించొచ్చు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవగానే.. డాలర్ విపరీతంగా పుంజుకోగా.. ఇదే సమయంలో భారత ఐటీ స్టాక్స్ అన్నీ భారీగా పెరిగాయి. ట్రంప్ అమెరికా ఫస్ట్ నినాదాన్ని పట్టుకున్నా.. హెచ్-1 బీ వీసా నిబంధనల్ని కఠినతరం చేసినప్పటికీ.. భారత ఐటీ రంగం మాత్రం ట్రంప్ పునరాగమనం పట్ల ఆశావహ దృక్పథంతోనే ఉందని తెలుస్తోంది.అమెరికా ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత.. నవంబర్ 6న ఐటీ స్టాక్స్ రాణించడంతోనే దేశీయ స్టాక్ మార్కెట్లు మంచి లాభాల్లో ముగిశాయి. భారత అతిపెద్ద ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అత్యధికంగా 4.21 శాతం పెరగ్గా.. ఇన్ఫోసిస్ 4.02 శాతం, టెక్ మహీంద్రా 3.82 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 3.71 శాతం పెరిగాయి. పర్సిస్టెంట్ సిస్టమ్స్ 5 శాతానికిపైగా పెరగ్గా.. ఎల్టీఐ మైండ్‌ట్రీ 4 శాతానికిపైగా, విప్రో 3 శాతానికిపైగా పెరిగింది.ట్రంప్ రాకతో ఐటీ రంగం వృద్ధి సాధిస్తుందని చెప్పేందుకు కారణాలివేనని తెలుస్తోంది. ముందుగా డాలర్ పుంజుకుంటుందని చెప్పొచ్చు. ఇప్పటికే ట్రంప్ విజయంతో డాలర్ 4 నెలల గరిష్టానికి పెరగ్గా.. ఐటీ కంపెనీల్లో ఇది జోష్ నింపింది. యూఎస్ కేంద్రంగానే భారత ఐటీ కంపెనీల స్టాక్స్ ఎక్కువగా ఉండగా వీటికి ఆదాయం డాలర్లలోనే వస్తుంది. అంటే డాలర్ విలువ ఎంత పెరిగితే వీటికి అంత మేలు చేకూరుస్తుందని చెప్పొచ్చు. ఇక్కడ నిర్వహణ మాత్రం భారత కరెన్సీలోనే ఉంటుంది. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్.. కార్పొరేట్ టాక్స్‌ను 21 శాతం నుంచి 15 శాతానికి తగ్గించనున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు తొలిసారి కూడా ట్రంప్ ఈ టాక్స్ తగ్గించగా.. అప్పుడు ఐటీ కంపెనీలకు మేలు జరిగింది. ఇప్పుడు ఈ టాక్స్ తగ్గించడం ద్వారా దేశీయ ఐటీ కంపెనీలకు బడ్జెట్ పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.ట్రంప్ చైనాపై వ్యతిరేక వైఖరితో ఉంటారన్న సంగతి తెలిసిందే. గతంలో చాలా ప్రసంగాల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే అమెరికా వాణిజ్యం విషయంలో చైనాపై ఆధారపడటం తగ్గించి.. ప్రత్యామ్నాయంగా భారత్‌ను ఎంచుకోబోతుందని తెలుస్తుంది. అమెరికా పెట్టుబడులు మన దేశంలో పెరుగుతాయని చెప్పొచ్చు. దీంతో ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు సహా ఇతర అత్యాధునిక సాంకేతికత భారత్‌కు వస్తుందని తద్వారా ఐటీ కంపెనీలకు కూడా ఆర్డర్లు పెరుగుతాయని భావిస్తున్నారు.౦

## తిరుమల : 15వ తేదీన కార్తీక పౌర్ణమి పర్వదినాన అన్నాభిషేకం

మొదటి పేజి తరువాయి

తిరుమల మాడవీధులు గోవిందా నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. ఎటుచూసినా భక్తజనసందోహం తిరువీధులలో కనిపిస్తోంది. అలిపిరి నుండి గల కాలినడక దారి భక్తులతో నిండుగా కనిపిస్తోంది. శ్రీ శ్రీనివాసా శరణు.. శరణు అంటూ భక్తులు కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనం కోసం బారులు తీరుతున్నారు. దీనితో భక్తుల సేవలో తరించే టీటీడీ, ఎటువంటి అసౌకర్యం కలుగకుండా.. అన్ని చర్యలు చేపట్టింది.ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతుందని టీటీడీ ప్రకటించింది. అలాగే సోమవారం స్వామి వారిని 52,643 మంది భక్తులు దర్శించుకోగా.. 24,527 మంది భక్తులు తలనీలాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతేకాదు స్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 3.73 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. కాగా శ్రీవారి సర్వ దర్శనానికి 17 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు.తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 15వ తేదీన కార్తీక పౌర్ణమి పర్వదినాన అన్నాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 2 గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపి, 2.30 నుంచి 4.30 గంటల వరకు అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపడతారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు భక్తులకు అన్నలింగ దర్శనం కల్పిస్తారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన చేపడతారు. శుద్ధి అనంతరం రాత్రి 7 నుండి 8 గంటల వరకు సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా నిర్వహిస్తారు.

## దేశంలోనే తొలి సీ ప్లేన్ సర్వీస్ అక్కడే.. ప్రస్తుత పరిస్థితి ఏంటంటే?

మొదటి పేజి తరువాయి

ప్రకాశం బ్యారేజ్ వద్ద నుంచి బయల్దేరిన సీ ప్లేన్ సర్వీస్.. శ్రీశైలం జలాశయంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. విజయవాడ శ్రీశైలం సీ ప్లేన్ ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలోనే తొలి సీ ప్లేన్ ఎక్కడ, దాని పరిస్థితి ఏంటనేది చూద్దాం.పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా ఏపీ ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం ప్రారంభించనుంది. విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు.. శ్రీశైలం మల్లన్నను కూడా త్వరగా దర్శించుకునేలా రెండు ప్రాంతాల మధ్య సీ ప్లేన్ సర్వీస్ అందుబాటులోకి తేనుంది. నవంబర్ 9న విజయవాడ శ్రీశైలం సీ ప్లేన్ సర్వీసును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారు. అయితే ప్రారంభం కంటే ముందు ట్రయల్ రన్ నిర్వహించారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి శ్రీశైలం వరకూ సీ ప్లేన్ నడిపారు. శ్రీశైలం జలాశయంలో సీ ప్లేన్ సురక్షితంగా దిగింది. దీంతో ట్రయల్ రన్ విజయవంతమైనట్లు అధికారులు ప్రకటించారు. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ ఈ సీ ప్లేన్ తయారుచేసింది. ఇందులో మొత్తం 14 సీట్లు ఉన్నాయి. నవంబర్ 9న విజయవాడ పున్నమిఘాట్‌లో చంద్రబాబు ఈ సీ ప్లేన్ ప్రారంభిస్తారు.మరోవైపు ఇప్పటికే మన దేశంలో రెండు చోట్ల సీ ప్లేన్ సర్వీసులు ప్రారంభమయ్యాయి. అండమాన్ నికోబార్ దీవులతో పాటుగా, గుజరాత్‌లోనూ సీ ప్లేన్ సర్వీసులు ప్రారంభించారు. దేశంలోనే తొలి సీ ప్లేన్ సర్వీసును గుజరాత్‌లో ప్రారంభించారు. కెవాడియాలోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఐక్యతా విగ్రహం నుంచి అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ మధ్య సీ ప్లేన్ సర్వీసును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2020 నవంబర్‌లో ప్రారంభించారు. అయితే కరోనా మహమ్మారి రావటంతో 2021 ఏప్రిల్‌లో ఈ సీ ప్లేన్ సర్వీస్‌ను నిలిచిపోయింది.గుజరాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సీ ప్లేన్ సర్వీస్ కేవలం 80 రోజులు మాత్రమే సేవలు అందించింది. 2023 ఏప్రిల్ నుంచి ఈ సీ ప్లేన్ సేవలు నిలిపివేశారు.2024-25 బడ్జెట్ సందర్భంగా గుజరాత్ విమానయానశాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్.. గుజరాత్ అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం వద్దకు పర్యాటకులకు ఆకర్షించేందుకు, ఆ ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఈ సీ ప్లేన్ సర్వీస్ తెచ్చారు. అలాగే కెవాడియా , అహ్మదాబాద్ మధ్య దూరం 200 కిలోమీటర్లు కాగా.. ఈ దూరాన్ని కేవలం 45 నిమిషాల్లో చేరుకునేలా ఈ సీ ప్లేన్ ప్లాన్ చేశారు.అయితే 2 నెలల పాటు సేవలు అందించిన గుజరాత్ సీ ప్లేన్ సర్వీస్ ద్వారా 2,192 మంది ప్రయాణం సాగించారు. అయితే కరోనా సమయంలో వాణిజ్యపరమైన కారణాలతో స్పైస్ షటిల్ సంస్థ దీని నిర్వహణ నుంచి తప్పుకుంది. అలాగే టికెట్ రేట్లను కూడా రూ.5000 చేశారు. సర్వీసులను కూడా తగ్గిస్తూ వచ్చారు. ఆ తర్వాత 2023 ఏప్రిల్ నుంచి నిలిపివేశారు. సీ ప్లేన్ నిర్వహణ చూడ్డానికి ఏ సంస్థ ముందుకు రాని పరిస్థితుల్లో ప్రస్తుతం సర్వీసులు ఆగిపోయినట్లు బడ్జెట్ సందర్భంగా అప్పట్లో గుజరాత్ మంత్రి వెల్లడించారు. సీ ప్లేన్ నిర్వహణకు ఏ సంస్థ ఆసక్తి చూపకపోవటంతో దేశంలోనే తొలి సీ ప్లేన్ సర్వీసుగా నిలిచిన కెవాడియా అహ్మదాబాద్ సీ ప్లేన్ సర్వీస్ ప్రస్తుతం ఆగిపోయింది.

## రాష్ట్రానికి పెనుముప్పుగా మారిన డ్రగ్స్.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్!

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాదకద్రవ్యాల విషయమై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందని ట్వీట్ చేశారు. కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. "రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారింది. మునుపటి అవినీతి, నేర పాలన నుండి సంక్రమించిన మరొక వారసత్వ సమస్య. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొంతకాలం క్రితం విశాఖపట్నంలో సీజ్ చేసిన డ్రగ్స్ లింకులు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థలో తేలాయి. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందింది. నేరగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. దీనికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం" అని జనసేనాని ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## భవిష్యత్తులో ఇజాలన్నీ పోయి టూరిజం ఒక్కటే ఉంటుంది: చంద్రబాబు



చంద్రబాబు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో విమానాశ్రయాల్లోనే కాకుండా సీ ప్లేన్ ద్వారా కూడా రవాణా సౌకర్యం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ధ్వంసమైన వ్యవస్థలను బాగుచేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. గాడి తప్పిన పాలనను సరిచేయడమే తన లక్ష్యమన్నారు. పోగొట్టిన బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నట్టు వివరించారు. ప్రజలు గెలవాలని తాను, పవన్, మోదీ కోరామని, అనుకున్నట్టుగానే ఏపీ ప్రజలు గెలిచి రాష్ట్రాన్ని నిలబెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చెప్పారు. నాడు ఐటీ అంటే అందరూ ఎగతాళి చేశారని, ఇప్పుడు ప్రపంచంలో ఏ మూల చూసినా మన వాళ్లే ఉన్నారని చెప్పుకొచ్చారు.

# కేసీఆర్ ?మూసీలో పాతరేస్తా..

ప్రమాదకరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అణుబాంబు పేలితే ఎంత నష్టం జరుగుతుందో మూసిస నదిలో కాలుష్యం వల్ల అంత కంటే ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో రెండున్నర కిలోమీటర్లు మూసి పునరుజ్జీవ పాదయాత్ర చేసిన తర్వాత ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.మూసి ప్రక్షాళన అడ్డుకుంటే నల్లగొండ ప్రజలతో వచ్చి మీపై బుల్డోజర్లు తీసుకెళ్లకపో నేను పేరు మార్చుకుంటానని రేవంత్ హెచ్చరించారు. బుల్డోజర్లకు అడ్డుపడతామని మాట్లాడుతున్న బిల్లా రంగాలు.. ధైర్యం ఉంటే తారీఖు చెప్పండి.. మా వెంకన్నను బుల్డోజర్ పై ఎక్కిస్తా... మా ఎమ్మెల్యే సామెల్ తో జెండా ఊపిస్తానని సవాల్ చేశారు. మూడు నెలలు జైలుకు పోతేనే నీకు దుఃఖం వస్తే...

మూసీ పరివాహక బిడ్డల జీవితాలు పోతుంటే నీకు పట్టదా అని ప్రశ్నించారు. నల్లగొండ ప్రజలు నీకు ఓట్లు వేయలేదనా కేసీఆర్ ?మూసీ ప్రక్షాళన అడ్డుకోవాలని చూస్తున్నావ్ నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ... మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారని హెచ్చరించారు. మూసీని ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ నల్గొండ ప్రాంతానికి ఒకనాడు వరం అని, ప్రస్తుతం నల్గొండను ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ పీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో గౌడన్నలు కల్లు అమ్ముకునే పరిస్థితి లేదని, మూసీ నదిఒడ్డున పెంచే గొర్రె మాంసాన్ని కొనే పరిస్థితి లేదన్నారు. ఇక్కడ గేదె, ఆవు పాలను కొనే పరిస్థితి లేదని తెలిపారు. బాధిత రైతుల బాధలు స్వయంగా తెలుసుకున్నానని, మూసీ కింద కూరగాయ రైతులు వ్యవసాయం కూడా చేయడం లేదన్నారు. మన నగరాన్ని విధ్వంసం చేస్తుంటే రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు.



మూసీ నది వరంగా మారాల్సింది శాపంగా మారితే బాగుచేయవద్దా అని రేవంత్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్, బీజేపీ వాళ్లను గ్రామాల్లో పిలవాలని.. మూసీ ప్రక్షాళన చెయ్యాలో వద్దో అడగాలని ప్రజలకు రేవంత్ పిలుపునిచ్చర్నా. బీఆర్ఎస్, బీజేపీ వాళ్లు చెరో దిక్కున మనల్ని అడ్డుకోవాలని చూస్తున్నారని కానీ సీపీఐ, సీపీఎం సోదరులు మద్దతుగా నిలిచ్చారు. ఈ మూసీ నది మనకు వరంగా మారాల్సిందే. మార్పు చేసుకోవాల్సిందే. మూసీకి లక్షన్నర కోట్ల టెండర్ 25 వేల కోట్లు నేను తిన్నానని అంటున్నారని.. నేను మీలాంటి వాణ్ని కాదని స్పష్టం చేశారు. మీరు కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. మీరు తెచ్చిన ధరణిని అడ్డం పెట్టుకుంటే.. కోకాపేటలో నాకు రూ.50వేల కోట్లు రాగలవని చెప్పారు. కానీ తాను అలా కాదన్నారు.

## ప్రధాని మోడీ : విపక్ష కూటమి 'మహా వికాస్ అఘాడి' పై విమర్శలు

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి పనులను ప్రధాని ప్రశంసించారు. తిరిగి ఇదే ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి పనులు ముందుకు దుసుకువెళ్తాయని చెప్పారు. మహాయుతి కూటమిలోని ప్రతి అభ్యర్థికి ప్రజల ఆశీస్సులు కావాలని, గత 2.5 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు తాను భరోసాగా నిలుస్తానని అన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధిని సరికొత్త పుంతలు తొక్కిస్తామని వాగ్దానం చేశారు. మహిళా సాధికారతతోనే 'వికసిత్ భారత్' సాధ్యమని మరోసారి ప్రధాని స్పష్టం చేశారు. మహిళా ప్రగతితోనే సమాజం పురోగమనిస్తుందని, మహిళా సాధికారతకు ఉన్న అవరోధాలన్నీ తాను తొలగించానని, కేంద్ర విజన్‌ను మహాయుతి ప్రభుత్వం పరిపుష్టం చేస్తుందని చెప్పారు.లడ్కీ బహన్ యోజనను ఆపేందుకు విపక్షాలు కోర్టులు కూడా వెళ్లారని, వాళ్లకు అధికారం ఇస్తే ఆ స్కీమ్‌ను ఆపేస్తారని అన్నారు. ఎంవీఏ పట్ల ప్రతి మహిళ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు సాధికారత ఇవ్వడం వారికి ఇష్టముండదని, మహిళలపై ఆనేతలు ఎలాంటి పరుషపదజాలం వాడుతున్నారో ప్రజలు చూస్తూనే ఉన్నారని పరోక్షంగా ఇటీవల శివసేన యూబీటీ ఎంపీ ఒకరు చేసిన వ్యాఖ్యలపై విమర్శించారు. కాగా, నాసిక్‌లోనూ ప్రధాని శుక్రవారనాడు ప్రసంగించనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 20న జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

## సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం.. యాదాద్రి పేరు మార్పు..




హైదరాబాద్ : యాదాద్రి పేరును మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా పేరు మార్చాలని అధికారులను ఆదేశించారు. ఇకపై రికార్డుల్లో ఇదే కొనసాగించాలని సూచించారు. ఇక టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి ఆలయ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభు త్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు సీఎం రేవంత్. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావా ల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని గుర్తుచేసిన సీఎం.. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు.బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలన్నారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. మరో వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని ఆదేశించారు.ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## రైతులకు 48 గంటల్లో వరి పంట నగదు

అమరావతి : రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతులు ఎలాంటి నిబంధనల అడ్డు లేకుండానే ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సచివాలయంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు సంఘం ప్రతినిధులు, కంపెనీల యాజమాన్యాలు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ లావు కృష్ణదేవరాయలు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వైసీపీ హయాంలో ధాన్యం సేకరణ అస్తవ్యస్తమైందని మంత్రి మండిపడ్డారు. పంటను కొనుగోలు చేసిన 48 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల నుంచి ప్రతి గింజ కొంటామని అన్నారు. అలాగే, రాష్ట్రంలో పామాయిల్ రైతులకు స్థిరమైన ధరలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.'ఆయిల్ ఫామ్ రైతుల ప్రయోజనాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. దేశంలోనే అత్యధిక శాతం ఆయిల్ ఫాం సాగు, అత్యధిక దిగుబడి వచ్చే రాష్ట్రం మనది. మన రాష్ట్రంలోనే మన రైతులకు ఆయిల్ ఫామ్ ఓఈఆర్ ధర నిర్ణయించే పరిస్థితి తీసుకొస్తాం. రైతులకు మేలు జరిగేలా, కంపెనీలు పరిశ్రమ విస్తరించే విధంగా కృషి చేస్తాం. పామాయిల్ ధరలపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పామాయిల్ రైతులకు ఊరట లభించింది. అధికారంలోకి వచ్చిన 4 నెలలకే టన్ను ధర రూ.12,500 నుంచి ఏకంగా రూ.19.000కి ధర పెరిగింది.' అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.గత ఐదేళ్లలో ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిపై కేసులు పెట్టి జగన్ పైశాచిక ఆనందం పొందాడని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తోందని అన్నారు. 'మా ప్రభుత్వంలో కక్ష సాధింపు లేదు. తప్పు చేసిన వారు ఏ పార్టీ వారైనా చట్ట ప్రకారం చర్యలు చేపడుతున్నాం. జగన్మోహన్ రెడ్డికి బుద్ధి జ్ఞానం ఉందా?. బావ స్వేచ్ఛ అంటూ జగన్ వ్యక్తి హననానికి పాల్పడుతున్నారు. భావ స్వేచ్ఛ ప్రకటన అంటూ ఆడవారిపై పోస్టులు పెడుతున్నారు. సోషల్ మీడియా పోస్టుల వల్ల పవన్ కళ్యాణ్ బాధపడ్డారు. జన్మనిచ్చిన తల్లి, చెల్లిపై కూడా తప్పుడు పోస్టులు పెట్టిన జగన్ మనిషేనా?. ఆడవారిని ఏడిపిస్తే చూస్తూ ఊరుకోం, ఖబర్దార్ జగన్!. అధికారంలో ఉన్నా లేకపోయినా మేం ప్రజా సమస్యలపై స్పందిస్తాం.' అని పేర్కొన్నారు.

## 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థంకావడంలేదు!

మొదటి పేజి తరువాయి

ఇక్కడ సాధారణ రోజుల్లో 25 వేల మంది, వారాంతాల్లో 70 వేల మంది, ముఖ్యమైన పండుగ దినాల్లో 1.50 లక్షల మంది వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ జామ్ కావడం, రోడ్లు సరిగా లేకపోవడం, ఒకట్రెండు రోజులు ఉండేందుకు అకామడేషన్ దొరక్కపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. శ్రీశైలం ఒక దివ్యక్షేత్రం మాత్రమే కాదు... పర్యాటక పరంగా అభివృద్ధి చేయడానికి ఒక అనుకూలమైన ప్రదేశం. ఇక్కడి తుమ్మలబయలు ప్రాంతాన్ని టైగర్ సఫారీగా తయారుచేసుకోవచ్చు. అక్క మహాదేవి గుహలు, మెడిటేషన్ సెంటర్ కూడా ఉన్నాయి. దేశంలోనే పెద్ద డ్యామ్ లలో శ్రీశైలం ఒకటి. ఇక్కడికి పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వస్తారు. డ్యామ్ లో నీళ్లు ఫుల్ గా ఉన్నప్పుడు గేట్లెత్తి నీళ్లు కిందికి వదిలినప్పుడు చూడ్డానికి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది శ్రీశైలం రోప్ వే గురించి. నేనే శంకుస్థాపన చేశాను. ఇక్కడికి వచ్చేవారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటోంది. ఇవాళ సీప్లేన్ లో వచ్చి శ్రీశైలంలో దిగగానే నాకు కూడా ఒక కొత్త అనుభూతి కలిగింది. విమానంలో తిరిగాం, హెలికాప్టర్ లో తిరిగాం... ఇవాళ సీప్లేన్ లో 40 నిమిషాల్లో విజయవాడ నుంచి శ్రీశైలం చేరుకున్నాం. మేం దిగింది నీళ్ల మీద కాబట్టి... ఇక్కడి రన్ వే చాలా స్మూత్ గా, పర్ఫెక్ట్ గా ఉంది. ల్యాండైన విషయం కూడా మనకు తెలియదు" అని చంద్రబాబు వివరించారు.

## మోడీ మాత్రమే గర్వంగా ఉన్నారు బీసీలు మాత్రం గర్వంగా లేరు

మొదటి పేజి తరువాయి


ప్రధాని మోడీ ఒక బీసీ. బీసీ బిడ్డ ప్రధాని అవ్వడం మనకు గర్వకారణమే. కానీ బీసీ అయిన మోడీ మాత్రమే గర్వంగా ఉన్నారు. బీసీలు మాత్రం గర్వంగా లేరు. "బీసీ ప్రధాని ఫాయిదా కుచ్ నహీ". 2017లో బీసీల కులగణన చేస్తాం అని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మళ్ళీ అధికారంలో వచ్చి మాట మార్చారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం అన్నారు. బీజేపీకి బీసీల పట్ల ప్రేమ లేదు. బీసీలు అంటే అట్టడుగున ఉన్న పేదవాళ్ళు. బీజేపీ అగ్రకుల పార్టీ. అదానీ,అంబానీలకు, కార్పొరేట్ వాళ్లకు కొమ్ముగాసే పార్టీ. బీసీలు అంటే మోడీకి ఓట్లు వేసే యంత్రాలు అని రాసుకొచ్చారు.అలాగే ఏపీలో కూడా చంద్రబాబుకి బీసీల మీద ప్రేమ లేదు. బీసీల గురించి ఆలోచన చేసిన ఏకైక నాయకుడు వైఎస్ఆర్. వైఎస్ఆర్ హయాంలో బీసీ జాబితా 143కి పెంచారు. బీసీలు అందరు బాగుపడాలని కోరుకున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పెట్టి బీసీ బిడ్డలను అగ్రస్థానంలో నిలబెట్టారు. స్కాలర్ షిప్లు ఇచ్చారు. అందుకే బీసీలు వైఎస్ఆర్‌ని తమ నాయకుడుగా ఓన్ చేసుకున్నారు.ఆ రోజుల్లో బీసీ సంఘ నాయకుడు ఆర్ కృష్ణయ్య బీసీల హక్కుల కోసం ఆమరణ దీక్షకు పిలుపునిచ్చారు. కానీ వైఎస్ఆర్ దీక్ష చేస్తే బీసీలను అగౌరవపరిచినట్లు అనుకున్నారు. కృష్ణయ్య పెట్టిన 17 డిమాండ్ లు ఒప్పుకున్నారు. అసెంబ్లీలో రిజర్వేషన్లు 50 శాతం పెంచాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారని రాసుకొచ్చారు.వైఎస్ఆర్ బీసీల మనిషి అయితే.. చంద్రబాబు బీసీల ద్రోహి. 10 సూత్రాలతో బీసీల మాస్టర్ ప్లాన్ అన్నారు. టీడీపీ బీసీల పార్టీ అన్నారు. 40 ఏళ్ల నుంచి టీడీపీనీ మోస్తుంది బీసీలు అని చెప్పారు. బీసీలకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తాం అన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అని మోసం చేశారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్.. పరిశ్రమలకు ప్రోత్సాహం అని కూడా మోసం చేశారు. బీసీల అభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదు..ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ సూపర్ మోసం చేస్తున్నారు. వచ్చిన 5 నెలల్లోనే విద్యుత్ బిల్లులను రూ.17 వేల కోట్లు జనాలపై మోపారు. ఇప్పటికే ఇల్లు గడవని స్థాయిలో చాలా కుటుంబాలు ఉన్నాయి. ఇప్పుడు 40 శాతం అదనంగా పడుతున్న బిల్లులు భారమే కదా. బీజేపీ సైతం రాష్ట్రానికి ఇచ్చేది గుండు సున్నా. ఇచ్చిన హామీలు అన్ని పక్కన పెట్టారు. హోదా లేదు%ౌ% నిధులు లేవు. కనీసం ప్రజల మీద విద్యుత్



చార్జీల భారం పడకుండా నిధులు కూడా ఇవ్వలేదు. అయినా చంద్రబాబు పొత్తు పెట్టుకోవడం దారుణం. బీజేపీకి గత 10 ఏళ్లుగా బాబు,జగన్ ఊడిగం చేస్తున్నారు. జగన్ సైతం బీసీలను మోసం చేశారు. నా బీసీలు అని మోసం చేశారు. ప్రతి ఏడాది రూ.15 వేల కోట్లు.. 5 ఏళ్లలో రూ.75 వేల కోట్లు ఇస్తా అని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. 45 ఏళ్లు దాటిన బీసీ మహిళలకు రూ.75 వేలు ఇస్తా అన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కార్పొరేషన్ లు ఇచ్చారు కానీ వాటికిబీసీల అభివృద్ధికి కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. బీసీలకు న్యాయం జరగాలి అంటే కుల గణన జరగాలి. ఎంత మంది బీసీలు ఉన్నారు అనేది తేలాలి. రిజర్వేషన్లు 50 శాతం కాదు .. ఎక్కువే కావాలి. కుల గణన చేస్తే న్యాయం జరుగుతుంది. కులాల వారిగా సంపదను పంచాలి. తెలంగాణలో ఇప్పటికే కులగణన జరుగుతుంది. ఏపీలో కూడా కులగణన జరిపించండి. చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం.బాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కులగణన కావాలని అడిగారు.. జగన్ సైతం కులగణన చేస్తా అన్నారు. కుల గణన జరిగితేనే ఎవరు ఎంత మంది ఉన్నారో తెలుస్తుంది. కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఆంధ్రలో కుల గణన జరపండి. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తుంది. బీసీల పక్షాన నిలబడతామని ఆమె సుదీర్ఘ పోస్ట్ చేశారు.

## హర్యానా తరహాలోనే మహారాష్ట్ర కూడా మాదే- 3 రాష్ట్రాలు కాంగ్రెస్ ఏటీఎంలన్న మోడీ..!

మొదటి పేజి తరువాయి



తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు భారత రాజ్యాంగం అని చెప్పుకుంటూ ఓ ఖాళీ రెడ్ బుక్ చూపిస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు. అంతకు ముందు అకోలాలో జరిగిన ర్యాలీలనూ ప్రధాని మోడీ ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమిపై విమర్శలు గుప్పించారు. మహావికాస్ అఘాడీ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలు అని ఆరోపించారు. నిన్న ధూలే, నాసిక్‌లలో బీజేపీ ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ ఐక్యంగా ఉంటే సురక్షితంగా ఉంటారంటూ దళితులు, గిరిజనులు, ఓబీసీలకు పిలుపునిచ్చారు. మరోవైపు ప్రధాని మోడీ ఎన్సీపీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కు మద్దతుగా బారామతిలో సభ నిర్వహించకపోవడంపై విమర్శలు వచ్చాయి. దీనిపై స్పందించిన ఎన్సీపీ మోడీ చిన్న ప్రాంతాలకు రారని సెటైర్లు వేశారు. మహారాష్ట్రలో ఈ నెల 20న ఒకే దశలో 288 సీట్లకు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్ వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గంతో కూడిన మహా వికాస్ అఘాడీ కూటమితో బీజేపీ నేతృత్వంలోని అధికార మహాయుతి కూటమి తలపడుతోంది. ఇరు కూటముల మధ్య గట్టి పోటీ నెలకొంది. ముఖ్యంగా గత లోక్ సభ ఎన్నికల్లో విపక్ష కూటమి మంచి ఫలితాలు రాబట్టిన నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని అధికార కూటమిలో టెన్షన్ పెరుగుతోంది.

# చందా పేరుతో పదిలక్షల వసూళ్లు

## డబ్బులు అడిగినందుకు గెంటివేత
## పోలీసులను ఆశ్రయించిన దక్కని ఫలితం
## మీడియా సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు




ఖమ్మం జిల్లా ప్రతినిధి - వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): కరెంటు షాక్ తో 70% కాలిపోయిన శరీరంతో ఉన్న కొడుకును కాపాడుకునేందుకు కన్నీరు మున్నీరవుతూ తల్లిదండ్రులు హుటా హుటిన ఖమ్మం, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం, కొడుకు ప్రాణాలు కాపాడుకోవడం కోసం హైదరాబాదు వెళ్లి రెండు మూడు నెలలుగా ఉన్నదంతా ఖర్చు పెట్టుకుంటూ కొడుకు ప్రాణాలు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం ఒకటైతే.. చందాల పేరుతో వాళ్ళ కొడుకు ఫోటో పెట్టి కొందరు పది లక్షల వరకు వసూళ్ళు చేసుకున్న వైనం మరొకటి.ఆ విషయం తెలిసి అడిగినందుకు.. దిక్కున్న కాడ చెప్పుకో పో అని కిరాయికి ఉన్న ఇంటిలో నుండి గెంటి వేశారని పెంతల శోభ ఆవేదన వ్యక్తం చేసింది.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14 లో శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నారు. ఈ క్రమంలో జూలై 4న దాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భారత్ (9) కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70% శరీరం కాలిపోయింది. విగత జీవిగా పడిఉన్న తమ కుమారున్ని చూసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రాణం దక్కింది కానీ సగం కాలిపోయిన ఎడమ కాలు తీసేసారని, కుడికాలుకు కూడా శస్త్ర చికిత్స చేస్తే నడవలేని స్థితిలో ఉన్న కొడుకును అంటిపెట్టుకొని ఉంటూ సొంత ఊరు సత్యనారాయణపురం నుండి డబ్బులు కూడపెట్టుకుంటూ వైద్యం కోసం మా బాధలు మేము పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. కరెంట్ షాక్ విషయమై శ్రీ సాయిగణేష్ నగర్ లో కిరాయి కుంటున్న ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్ లు మా బాబు ఫోటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించింది. దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పోలీస్ కేసు ఎందుకు పెట్టావని..? మిగతా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించింది. అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయింది. జిల్లా అధికారులు స్పందించి, విచారణ చేసి బాబు ఫోటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని, బంగారం, నగదు, ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకొంది. ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు, కొడుకు భరత్ లు ఉన్నారు.

# మోత్కూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



దోమ, మండల్ రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):దోమ మండల పరిధిలో ని మోత్కూర్ గ్రామంలో ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సంగం అధ్యక్షురాలు భీమమ్మా, సుజాత, అంజిలమ్మ, ప్రారంభించరు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త పేట ఆనంద్, పిఎసిఎస్ డైరెక్టర్స్ వార్ల భాస్కర్, మేడిశెట్టి మల్లేశం, బ్యాగరి శ్రీనివాస్,కరణం శ్రీకాంత్,మండల అధ్యక్షురాలు జ్యోతి,బాలరాజ్, మల్లేశం,రాఘవేందర్ రెడ్డి, సీసీ నారాయణ,చంద్రకాంత్, అమరేందర్ రెడ్డి, రీపోటర్ కృష్ణ, విజయ్, విటలయ్య,అంజిలయ్య, నర్సిములు,ఆదిత్య,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# రకొండ గ్రామంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత
## కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య



దోమ, మండల్ రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్): దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా మహిళలకు ఉచిత సబ్సిడీ గ్యాస్ పత్రాలను పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు 41 ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని,ఇప్పటికే చాలా వరకు హామీలు అమలు చేసిందని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కొత్త చంద్రయ్య, చాపల శ్రీనివాస్,రాకొండ గ్రామ సంఘ అధ్యక్షురాలు, కొత్త లక్ష్మి, ప్రమీల, పద్మమ్మ, స్థానిక నేతలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# రామగుండం కార్పొరేషన్ లో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే
## పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ కమిషనర్ అరుణ శ్రీ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లలో శనివారం నుండి సామాజిక , ఆర్థిక , విద్య , ఉపాధి , రాజకీయ , కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) ప్రారంభమైంది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఐదవ డివిజన్ లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వే ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు కోరిన వివరాలను తెల్పడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు , రేషన్ కార్డు , ధరణి పాస్ పుస్తకం , మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు. రామగుండం నగర పాలక సంస్థ లోని సుమారు 65వేల ఇళ్లను 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించడానికి 51 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు , టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నవీన్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ పరిధిలోని తొలగించిన చిరు వ్యాపారస్తులకు నష్టపరిహారం ఇవ్వాలి
## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొంటి చందర్ డిమాండ్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : రామగుండం కార్పొరేషన్ పరిధి లోని చిరు వ్యాపారస్తులను తొలిగించే ముందు గా ప్రత్యామ్నాయాన్ని చూపించిన తరువాత నే తొలగించాలని. మరియు గోదావరిఖని లో తొలగించిన చిరువ్యాపరస్థులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యం లో నిరసన దీక్ష ..11-11-2024.సోమవారం రోజున ఉదయం 10 గంటలకు.చౌరస్తా కార్యాలయం లో నిరసన దీక్ష.రామగుండం కార్పొరేషన్ పరిధి లో గత 5 నెలలుగా అభివృద్ధి పేరిట రోడ్ల విస్తరణ పేరిట చిరు వ్యాపారస్తులను తొలగిస్తున్నారు.వారికి ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో చౌరస్తా కార్యాలయం లో 11-11.2024 సోమవారం ఉదయం 10 గంటలకు నిరసన దీక్ష ఉంది కావున పార్టీ ప్రజాప్రతినిధులు.మాజి ప్రజాప్రతినిధులు.నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు పాల్గొని చిరువ్యాపరస్తులకు అండగా ఉందాం అని తెలియచేస్తున్నాను.అందరు హాజరై దీక్ష ను విజయవంతం చేయాలని కోరుతున్నాను.

# గోదావరిఖనిలో గ్రామ సింహాల హవా
## పట్టింపు లేని కార్పొరేషన్ అధికార యంత్రాంగం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్ (శుభోదయం న్యూస్) : రామగుండం కార్పొరేషన్ పరిధిలో జవహర్ నగర్ దగ్గర కుక్కల స్వైర విహారం చేస్తూ అటువైపు వెళుతున్న ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ దాడులకు పాలు పడుతున్నాయి. ఇదివరకు వేరే డివిజన్లలో కుక్కలు కరిచి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పిల్లలు పెద్దల వరకు బయటికి రావాలంటే భయపడుతున్నారు. 50 డివిజన్లలో కుక్కలు విపరీతంగా జనాలను వెంబడించి దాడులు చేస్తున్నాయి. కార్పొరేషన్ కమిషనర్ కు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యం. కనీసం పట్టింపు లేని కార్పొరేషన్ అధికార యంత్రాంగం శ్రద్ధ వహించి కుక్కల బారి నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా రథసారథి
## శ్రీమతి గోదావరి అంజి రెడ్డి
## ఆధ్వర్యంలో సంస్థగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా బిజెపి సంస్థ గత ఎన్నికల కార్యశాల కార్యక్రమం సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బసవ లక్ష్మీనరసయ్య, మెంబర్షిప్ ఇంచార్జ్ ఆదెల్లి రవీందర్, సుభాష్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి, అనంతరావు కులకర్ణి, మాణిక్ రావు, రాష్ట్ర నాయకులు సంఘప్ప, జిల్లా అధికార ప్రతినిధి రాజ గౌడ్, సంగారెడ్డి జిల్లా ఉన్నటువంటి రాష్ట్ర జిల్లా,పదాధికారులు జిల్లా రాష్ట్ర సీనియర్ నాయకులు అసెంబ్లీ కన్వీనర్లు కో కన్వీనర్లు అసెంబ్లీ ఇన్చార్జిలు, సభ్యత్వ నమోదు ఇన్చార్జులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు మండల్ అధ్యక్షులు, మండల ఇన్చార్జిలు , తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి హరీష్ రావుకు ఘనంగా తేనేటి విందు
## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నివాసంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మనము సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు.



ఎప్పటికప్పుడు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని. రైతులకు అండగా నిలవాలని నాయకులకు కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, చిమ్ముల నరేందర్ రెడ్డి, జి వెంకటేశం గౌడ్, జిన్నారం మండల అధ్యక్షుడు నాయి కోటి రాజేష్,నరసింహారెడ్డి,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్, పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిధులు కేటాయించండి
## జలమండలి ఎండికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లో పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎండి అశోక్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్లో పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. బల్దియ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు, పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్ హెచ్ సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసి కి కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి
## - మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



బొల్లారం (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో సమగ్ర కుటుంబ సర్వేను కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. తద్వారా పథకాలు, కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ వినోద్, స్థానిక నాయకులు రవీందర్ రెడ్డి, సందేశ్,ఎన్యుమరేటర్లు జోత్స్న, ఝాన్సీ,రాణి,జ్యోతి,మల్లన్నబస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రోకర్లు చేత విలేకరులను దూషిస్తున్న ఏడి మారం శ్రీనివాసరావు




కారంపూడి మండల ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):గాదేవారిపల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తున్న కాశీ రావు అనే ఉద్యోగి ని గురజాల ఏడి బెదిరిస్తున్నాడని ఉద్యోగం మానుకోవాలని.. కాశీ మీడియా కు ఫిర్యాదు చేయడంతో మీడియా వార్తను ప్రచురించింది. ఈ నేపథ్యంలో గురజాల ఏడి మారం శ్రీనివాసరావు కారంపూడి సబ్ స్టేషన్ కి రావడంతో వివరణ కోరేందుకు .. మీడియా సోదరులు విద్యుత్ కార్యాలయానికి వెళ్ళగా.. అక్కడే ఉన్న రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి లక్ష్మణరావుని ఏడి శ్రీనివాసరావు వీరు ఎవరు అని అడగ్గా. వెంటనే ఆ రిటైర్డ్ ఉద్యోగి ఈ...నా. కో... లు ఏం పని లేదు లే.. ఏం పీకుతారో .. చూద్దాం.. అంటూ సాక్షాత్తు ఏడి మారం శ్రీనివాసరావు ముందే ఇష్టానుసారంగా నోరు పారేసుకున్నారు... ఈ విషయమై.. ఏపీయూడబ్ల్యూజే సభ్యులు అందురు విద్యుత్ కార్యాలయానికి చేరుకొని.. ఏడి శ్రీనివాసరావును.. ఇలా మా పై దుర్భాషలాడటం ఎంతవరకు సమంజసం అంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో అక్కడనుండి ఏడి జారుకున్నారు. దీనిపై కారంపూడి సబ్ స్టేషన్ వద్ద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం మీడియా మిత్రులు నిరసన తెలిపారు. ఏడి శ్రీనివాసరావు ప్రోద్బలంతో విలేఖర్లపై దుర్భాషలాడిన రిటైర్డ్ ఉద్యోగిపై ఇందుకు కారణమైన ఏడి పై ఉన్నత అధికారులు చర్య తీసుకోనీ యడల జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు తెలిపారు.....

# పల్నాటి వీరనారి మంజులకు నామినేటెడ్ పదవి
## - ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ చైర్మన్ గా ప్రభుత్వ ఉత్తర్వు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): గత ఎన్నికలవేళ పల్నాట జరిగిన హింసాత్మక ఘటనల్లో వైకాపా మూకల అరాచకాలకు ఎదురెడ్డి నిలిచి తీవ్రంగా గాయపడిన రెంటాల తెదేపా మహిళ చేరెడ్డి మంజులకు ఏపీ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ చైర్మన్ పదవీ నియామకం ఉత్తర్వులు జారీ చేస్తూ కూటమి ప్రభుత్వం శనివారం నామినేటెడ్ పదవుల ప్రకటన విడుదల చేసింది.గత సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వేళ సమస్యాత్మక రెంటాల గ్రామంలో వైకాపా రిగ్గింగ్ ను అడ్డుకునేందుకు టీడీపీ ఏజెంట్ గా కూర్చునేందుకు వెళుతున్న క్రమంలో వైకాపా వర్గీయుల దాడిలో గొడ్డలి వేటుకు తల నుదుటిపై తీవ్ర గాయమై రక్తమోడుతున్నా చలించక పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఏజెంట్ గా కూర్చున్న చేర్రెడ్డి మంజుల ప్రదర్శించిన తెగువ, ధైర్యం నాడు చర్చనీయాంశమై వీరనారిగా తెదేపా అధినేతల దృష్టిలో పడింది. ఆ గ్రామంలో ఏజెంట్లుగా కూర్చోవడానికి మగవారు తటపాయిస్తున్న నేపథ్యంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నియోజకవర్గ వర్గ చరిత్రలోనే అధిక మెజారిటీ సాధించడంలో నాడు తెదేపా మహిళా కార్యకర్త మంజుల చూపిన తెగువ కీలకం. ఎన్నికల సమయంలో వీరనారిగా ఆమె చూపిన ధైర్యసాహసాలు ఆదర్శప్రాయమని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అప్పట్లో పేర్కొనడం, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆశీస్సులతో నేడు మంజులకు నామినేట్ పదవుల్లో భాగంగా ఏపీ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ చైర్మన్ పదవి దక్కడంపై స్థానిక తెదేపా శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీ కోసం ప్రాణాలర్పించే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ సముచిత గౌరవం కల్పిస్తుందంటానికి ఇదొక ఉదాహరణ అని మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, సీనియర్ నేత దండే శివయ్య పేర్కొన్నారు.

## టంగుటూరులో ఈ నెల 14న సిపిఎం ధర్నా!



టంగుటూరు మండల రిపోర్టర్ – వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- ఈనెల 14వ తేదీ (గురువారం) స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ (ఎం) పార్టీ టంగుటూరు ఏరియా కమిటీ కన్వీనర్ టి రాము శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యునికి భారంగా నిత్యవసర సరుకుల ధరలు చుక్కలనంటుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరేత్తినట్టు వ్య వరించడం దారుణమన్నారు. అదేవిధంగా జిల్లాలోని వెలుగొండ సంగమేశ్వర ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి మోజెస్ కే శ్రీనివాసరావు ఎం యానాది టీ పాపారావు జి సాల్మన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెల్ పాయింట్ యూనియన్లో యజమానులు సభ్యత్వం, సభ్యత్వ కార్డు కలిగి ఉండాలి

### కొమ్మాలపాటి మాల్యాద్రిషేక్ మస్తాన్




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సుందరయ్య భవన్ లో సెల్ పాయింట్ యూనియన్ సమావేశం సిఐటియు కార్యదర్శి కొమ్మాలపాటి మాల్యాద్రి, సిఐటియు పామూరు మండల అధ్యక్షులు షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ షాప్ నిర్వాహకులు సభ్యత్వ నమోదు మరియు సభ్యత్వ కార్డు కలిగి ఉండాలని వారు సూచించారు. సెల్ పాయింట్ యూనియన్ మండల అధ్యక్షులు కే ప్రసాద్, కార్యదర్శి మహేష్ లు మాట్లాడుతూ సెల్ షాప్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను, హెూల్ సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారస్తుల మధ్య కొన్ని నియమ నిబంధనలను పాటించాలని వారు సూచించారు. నియమ నిబంధనల అతిక్రమిస్తే యూనియన్ నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, ప్రశాంత్, మహేష్, షబ్బీర్, ఏల్చూరి పవన్, వరప్రసాద్, నాగూర్, నరేష్, చైతన్య, ప్రకాష్, మోహన్, సాయి, ఇస్మాయిల్, పలువురు సెల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారద పీఠాధిపతి బిట్రగుంటకు రాక




బిట్రగుంట (శుభోదయం న్యూస్) : దక్షిణం భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన కర్ణాటకరాష్ట్రం శృంగేరిలోని శ్రీశారదపీఠాధిపతి శ్రీ శ్రీ విధుశేఖరభారతి ఈనెల17వ తేదీ బోగోలుమండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన కొండ బిట్రగుంట బిలకూటక్షేత్రానికి వస్తున్నట్లు కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో కావలి శాసనసభ్యుడుక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు విధుశేఖరభారతిశంకుస్థాపన చేస్తారన్నారు. అశేషజన సందోహంమధ్య శాస్త్రోక్తంగా నిర్వహించే పైకార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలనుండి భక్తులు అధికసంఖ్య లోపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగావారుకోరారు.

## గిరిగెట్లలో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం టిడిపిలో కార్యకర్తలకు సముచిత స్థానం



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): దేశంలోనే అన్ని రాజకీయ పార్టీలలో కన్నా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం ఉందని రాష్ట్ర పార్టీ కార్యదర్శి, గుంతకల్ నియోజకవర్గ పరిశీలకుడు కే.తిమ్మయ్య చౌదరి, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు లు అన్నారు. శనివారం గిరిగేట్ల గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 100 లు సభ్యత్వం కు చెల్లించాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి టిడిపి కార్యకర్తకు రూ 5 లక్షలు బీమా సౌకర్యాన్ని టిడిపి పార్టీ ఏర్పాటు చేసిందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ ఎన్నో కార్యక్రమాలను తీసుకొచ్చారన్నారు. అందువల్ల ప్రతి టిడిపి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగు యువత మండల అధ్యక్షులు సత్య ప్రకాష్ బీసీ సెల్ మండల కార్యదర్శి , బోలా మల్లికార్జున, గ్రామ నాయకులు శాస్త్రి గారు శాస్త్రి గారు బోలా బసన్న ,, మదీష్, మన బాణాపురం గిరయ్య బోలా రామాంజనేయులు అమీనాబాద్ కొండన్న రవి, బోల రంగస్వామి మారెళ్ళ చిన్న పులికొండ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామని పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ అన్నారు. శనివారం రాత్రి తుగ్గలి లోనే మంత్రాలయంబి బెంగళూరుబి గుంతకల్ రహదారి కూడలిలో వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానాల విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఆటోలో ముందు సీట్లో ఎవరైనా కూర్చుంటే ఆ ఆటో కు ఫైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, అలాగే వాహనం నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వాహనాలలో ఏవైనా మత్తు పదార్థాలు రవాణా చేసిన అలాంటి వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## విజయవాడలో ఎంఆర్పీఎస్ సభను జయప్రదం చేయండి




బొబ్బిలి, (శుభోదయం న్యూస్): బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్నటువంటి. ఎంపీడీవో ఆఫీస్ నందు. కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్యదర్శులు, కన్వీనర్లు మాట్లాడుతూ ఈనెల16న. విజయవాడలో జరగబోయే ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం సభలో ప్రతి మాదిగ మరియు ఉప కులాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ సురగాల లక్ష్మణరావు కోరారు. ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణలు చేపట్టాలి విద్య ఉపాధి ఉద్యోగ సంక్షేమ రాజకీయాల రంగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి సురగాల లక్ష్మణరావు. గర్భాపు రమేష్. పిల్లి శంకర్రావు. మరియు అరసాడ బాలరాజు. శంకర్రావు. తదితరులు పాల్గొన్నారు.

## కేసులకు భయపడే ప్రసక్తే లేదు : వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



ఎర్రగొండపాలెం ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): వైసీపీ సానుభూతి పరులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి సమర్దించుకుంటుంది. ఎవరైనా హద్దు మీరి మాట్లాడితే ఉపేక్షించాల్సిన అవసరం లేదు... ఒక దుర్బుద్ధితో కావాలనే కేసులు బనాయించారు అనే ఉదాహరణ నాపై కేసు నమోదు అవ్వడం. ఇలాంటి కేసులకు వైసీపీ నాయకులు ఎవరు భయపడే ప్రసక్తి లేదని ఆయన అన్నారు శనివారం ఎర్రగొండపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పులను ప్రశ్నిస్తూ ప్రభుత్వం నుండి ప్రజలకు చేరాల్సిన ప్రతి విషయాన్ని ప్రతి పథకాన్ని దళారులకు చేరకుండా ప్రజలకు చేర్చడమే మా ఉద్దేశంఅని ఆయన అన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక యర్రగొండపాలెం నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ లలో నమోదు చేసిన కేసులు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై రౌడీ షీట్ లు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.సర్పంచ్ నిధులను డ్రా చేయకుండా అధికారులతో టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు అడ్డుకుంటున్నారు అని ఆయన మండిపడ్డారు ఇక్కడ దోచుకునే సిస్టం కి నేను అడ్డుపడుతున్నాననే కారణంతో నాపై కక్ష్య కట్టి సూత్రధారులు తెరవెనుక ఉండి పాత్ర దారులతో మాట్లాడిస్తున్నారుఆయన అన్నారు.కూటమి ప్రభుత్వంలో ఎవరైతే పది మంది ఆర్థికంగా లాభపడి మాట్లాడుతున్నారో నాపై కక్ష్య కట్టి విషాన్ని చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు వారు తప్ప కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు ఆయన వెంట ఉన్నారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అభిమానులు వ్యతిరేకిస్తూన్న పరిస్థితి మీ టీడీపీ నాయకుడు ఏరీక్షన్ బాబు ఒక పోస్టుకి లక్ష యాభై వేలు డబ్బులు అడుతున్నాడని దోర్నాల మండలంలో ప్రెస్ మీట్ పెట్టాడు, మీరు ఏమి చర్యలు తీసుకున్నారని అని చంద్రబాబు, లోకేష్ ,పవన్ ని ఇన్చార్జి ఎలక్షన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రెండు లారీల అక్రమ రైస్ సబ్ కలెక్టర్ పట్టుకుంటే ఏమి చర్యలు తీసుకున్నారని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.నేను పెట్టె పోస్టుల కింద టీడీపీ పెత్తందార్లు పెట్టిస్తున్న వ్యాఖ్యలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు అని ఆయన అన్నారు.దమ్ము ధైర్యం ఉంటే అక్రమంగా తరలిస్తున్న రెండు లారీల రేషన్ బియ్యం ఏ గోడౌన్ నుండి పోయాయి , ఆ గోడౌన్ నిర్వహిస్తుంది ఎవరు ఆ కమిషన్ లు ఎవరికి పోతున్నాయి,లక్ష యాభై వేలు పోస్టుకు అడిగారు అని ఆధారాలు ఇచ్చారు వాటిపై వివరాలు బయట పెట్టండి అని ఆయన కోరారు.ఇప్పుడు ఎందుకు నా మీద కక్ష్య సాదింపు చర్యలకు పాల్పడుతున్నారు,యర్రగొండపాలెం లో జరుగుతున్న అక్రమ అవినీతిపై పోరాడుతున్నందుకే నాపై కక్ష్యతో కేసు నమోదు చేయించారు,దీనిపై న్యాయ పోరాటం చేస్తాంఅని తెలిపారు.కేసులకు భయపడే ప్రసక్తే లేదు,ఒక కేసుకి పది తప్పులను లెవనెత్తుతాం,ప్రతి డిపార్ట్మెంట్ లో మీరు చేస్తున్న అక్రమాలను అధికారులను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం కు పాల్పడి అధికారులతో చేయిస్తున్న తప్పులను ఎండగడతాంఅని ఆయన అన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి,మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సర్పంచి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఉండవల్లి శ్రీదేవి



విజయవాడ (శుభోదయం న్యూస్) : నామినేటెడ్ పదవుల రెండో జాబితాలో తనకు స్థానం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి వన్నె తీసుకొచ్చేలా జాతి అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడతానని పేర్కొన్నారు. మరోవైపున మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవిని పొందిన ఉండవల్లి శ్రీదేవికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సినీ పరిశ్రమకు దొరికిన నటనా కోహినూర్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ తో సినీ పరిశ్రమలో కొత్త రికార్డులు




స్టేట్ బ్యూరో– కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : సామాజిక స్పృహ కలిగిన చిత్రాలను తీయటంలో విశిష్ట ప్రతిభ కలిగిన దర్శకుడు శంకర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కలయికలో సంక్రాతికి వస్తున్న గేమ్ చేంజర్ సినిమా దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టిస్తుందని జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. నిర్మాత దిల్ రాజు నిర్మించిన గేమ్ చేంజర్ సినిమా ట్రైలర్ ను శనివారం భాస్కర్ డీలక్స్ లో అభిమానులు మధ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రామ్ చరణ్ తండ్రికి తగ్గ తనయుడు కాదని తండ్రిని మించిన తనయుడు అంటూ కొనియాడారు. అతి తక్కువ సినిమాలతోనే ప్రపంచ స్థాయిలో తెలుగుజాతికి గొప్ప ఖ్యాతిని తీసుకువచ్చిన ఏకైక నటుడు రామ్ చరణ్ అన్నారు. సినీ పరిశ్రమకు దొరికిన నటనా కోహినూర్ రామ్ చరణ్ అంటూ వ్యాఖ్యానించారు. మెగాస్టార్ చిరంజీవి ఒక మూసలో పోతున్న సినిమా ప్రపంచంలో తన డాన్సులతో , ఫైట్లతో చేంజ్ తెచ్చారని , అవినీతితో , అక్రమాలతో కునారిల్లుతున్న రాజకీయ వ్యవస్థలో తన నిబద్ధత, నిజాయితీతో పవన్ కళ్యాణ్ గొప్ప చేంజ్ తీసుకువస్తే , గేమ్ చేంజర్ తో సినీ రికార్డుల్లో రామ్ చరణ్ రికార్డ్ చేంజ్ తీసుకురానున్నారని ఆళ్ళ హరి అన్నారు. ఈ సందర్భంగా అభిమానులు పెద్దఎత్తున బాణసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో సీనియర్ అభిమానులు సుధాకర్ రెడ్డి , గిడుతూరి సత్యం , మేకల సత్యనారాయణ , డాక్టర్ సతీష్ , బందెల నవీన్ , శంతన్, ఇమ్మడి నవీన్, నాగేంద్రబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భీమానాయక్ ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో –చంద్ర (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కోటి సోమవారం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం శివకేశవులకు ఎంతో ప్రీతికరమని ముఖ్యంగా కోటి సోమవారం కావడంతో లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదం అన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్ నిర్మూలనకై శిక్షకులకు శిక్షణ డాక్టర్ యు. శ్రీహరి (డి ఎం అండ్ హెచ్ ఓ- తిరుపతి జిల్లా)



తిరుపతి, (శుభోదయం న్యూస్): ఈరోజు అనగా శనివారం " కన్సర్టిమ్ అఫ్ హెల్త్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ సంస్థ వారి సహకారంతో " పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ మరియు " టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్" సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి ఎంఆర్ పల్లి లోని గవర్నమెంట్ యూత్ హాస్టల్ నందు" మహిళల్లో బ్రేస్ట్ కాన్సర్ నిర్మూలనకై శిక్షకులకు శిక్షణ" అనే ట్రైనింగ్ కార్యక్రమాన్ని తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు మరియు అన్నమయ్య జిల్లాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ముఖ్య అతిథి తిరుపతి డిఎం అండ్ హెచ్ యు.డాక్టర్ యు శ్రీహరి మరియు టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ శ్రీ పి వి హేమంత్ కుమార్ చే నిర్వహించడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ డైరెక్టర్ పి అమరనాథ్ తెలియజేశారు. అలాగే ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ యు. శ్రీహరి,డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఈ బ్రెస్ట్ క్యాన్సర్ అనేది మహిళలు అక్కడక్కడ ప్రారంభ దశలో ఉన్నప్పుడే అవగాహన కల్పించి హాస్పిటల్ కి వెళ్లి స్క్రీనింగ్ చేసుకునే విధంగా అలాగే నిరంతరం డాక్టర్ల సలహాల మేరకు తప్పకుండా చికిత్సలు చేయించుకుని రామం తప్పకుండా మందులు వాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి ఎం అండ్ హెచ్ ఓ సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో ఉన్న వైద్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను చేయడంలో కృషి చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ పిలుపునిచ్చారు. అలాగే మరో అతిథి టాటా క్యాన్సర్ హాస్పిటల్ మరియు టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ పివి. హేమంత్ కుమార్, క్యాన్సర్ స్క్రీనింగ్ నర్స్. అమరావతి సంయుక్తంగా టెక్నికల్ సెషన్స్ తో మాట్లాడుతూ మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ పట్ల స్వీయ అవగాహన పెంచుకొని తద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లయితే స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని, అలాగే బ్రెస్ట్ క్యాన్సిల్ గుర్తించే లక్షణాలను నిప్పుల్ డెమో ద్వారా అవగాహన కల్పించి, బ్రెస్ట్ క్యాన్సర్ ఆరోగ్య హెల్త్ యాప్ డౌన్లోడ్ చేసుకుని తద్వారా కూడా మరింత క్షుణ్ణంగా అవగాహన పెంచుకోవచ్చని మరియు రాబోయే రోజుల్లో టాటా క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా స్వచ్ఛంద సంస్థల తో కలిసి మరింత ఎక్కువ విస్తృతమైన క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు స్క్రీనింగ్, చికిత్సలు మరియు రిఫరెన్స్ చేపడతామని తెలియపరిచినారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం స్వచ్ఛంద సంస్థల నుండి వచ్చిన శిక్షకులకు డి ఎం అండ్ హెచ్ వో ద్వారా సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో చాయ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ నుండి జాయింట్ సెక్రెటరీ శ్రీమతి ధరణి నరసింహం, లక్ష్మీ నరసింహ, పరివర్తన స్వచ్ఛంద సంస్థ నుండి శ్రీమతి విజయ మరియు ఓబులేష్, హెల్పింగ్ అండ్ సొసైటీ కార్యదర్శి ఎన్ దొరస్వామి, సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి ఆర్ఎస్ చంద్రశేఖర్, గ్రేట్ విజన్ సర్వీస్ సొసైటీ డాక్టర్ జీవీఎస్ బాబు, క్రాస్ ఎన్జీవో భూపతి, గ్రేడ్ ఎన్జీవో శేషాద్రి సంకల్ప ఎన్జీవో నుండి రమణ మరియు తిరుపతి చిత్తూరు కడప నెల్లూరు అన్నమయ్య జిల్లాల నుండి 65 మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై శిక్షణ తీసుకున్నారు, వీరు వారి వారి జిల్లాలో క్షేత్రస్థాయిలో సంసిద్ధం వ్యక్తం చేసి ఉన్నారు.

## నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సేవలు అందరికి అందుబాటులోకి....



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): నేడు జాతీయ న్యాయ సేవలు దినోత్సవం సందర్భంగా నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ అందరికీ అందుబాటులో రావాలనే ఉద్దేశంలో ప్రజలు రద్దీగా ఉండే రైల్వేస్టేషన్లో కందుకూరు కోర్టు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధిక సంస్థ వాల్ పోస్టర్అంటించుట జరిగింది.నిస్సహాయులు ఉచిత న్యాయ సహాయం కొరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నంబరు 15100 ను మరియు ఆన్లైన్ పిర్యాదు దరఖాస్తులకు అధికారిక వెబ్సైట్ వినియోగించుకోగలరని ఈ సందర్భంగా పంతగాని వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం మండలం ఎస్ రాజంపేట గ్రామంలోని బీసీ కాలనీ నందు రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, ఈ సభ్యత్వ కార్యక్రమంలో కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వం ముమ్మరంగా చేయించుకున్నారు, ఈ కార్యక్రమంలో రాజంపేట మాజీ సర్పంచ్ పార్ల రమణ యాదవ్, ఓబినేని శ్రీనివాసులు యాదవ్,వెంకటేష్,చేపూరి సూర్యచంద్, మనీ అనిల్ వినోద్, మరికొందరు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గోపాష్టమి సందర్భంగా సి ఆర్ పల్లిలో గోపూజ కార్యక్రమం



తనకల్లు, మండల రిపోర్టర్- రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం పరిధిలోని సి ఆర్ పల్లి గ్రామం గోపిరెడ్డి వారి పల్లి . మరియు తనకల్లు లో గోపాష్టమి వేడుకలు సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోపాష్టమి గోపూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిష జిల్లా సామాజిక సమర్థత శ్రీనివాస్ నాయుడు. ప్రఖండ కార్యదర్శి శ్రీరాములు. మాట్లాడుతూ గోమాత లో అందరూ దేవుళ్ళు



కొలువై ఉన్నారని గోవులు పూజించడం ద్వారా సర్వ రోగాలు నయం అవుతాయని గోవును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు అదే విధంగా ఎవరైతే గోపూజ నిర్వహిస్తారో వారికి ఆయురారోగ్యాలు కీర్తి. ధనం. జ్ఞానం. క్షేమం లభిస్తాయి అన్ని పాపాలు తిరిగిపోయి పుణ్యఫలం లభిస్తుంది గోవు లక్ష్మీదేవి స్వరూపం కావడంతో గోపూజ చేస్తే సకల ఐశ్వర్యారాలను పొందవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్. జిల్లా సామాజిక సమర్థత శ్రీనివాస్ నాయుడు. ప్రఖండ కార్యదర్శి శ్రీరాములు. నరేష్. గంగాధర్. సురేష్. వెంకటేష్. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీ ఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మైనారిటీ నాయకులు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) ఆంధ్రప్రదేశ్ లో శనివారం నామినేటెడ్ పదవులను ఏపీ సియం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో భాగంగా మైనారిటి ఎఫైర్స్ అడ్వైజర్ గ మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ షరిఫ్,ఆంధ్రప్రదేశ్ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మెన్ గ మౌలాన ముస్తాక్ అహమ్మద్ లను నియమించారు,ఈ సందర్భంగ సియం చంద్రబాబు,డిప్యూటి సియం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయుడు కు పెనుకొండ నియోజకవర్గం మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం ముస్లీం మైనారిటి అధ్యక్షులు షేక్ రియాజ్బాషా మాట్లాడుతు వైసిపి ప్రభుత్వ పాలనలో కుట్రపూరిత రాజకీయాలు,అక్రమ కేసులు,రాజధాని వినాశనం తప్ప అటు రాష్ట్ర అభివృద్ధి,ఇటు మైనారిటి సోదరులను తుంగలో తొక్కారని,కూటమీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం సుభిక్షంగ ఉండటంతో పాటు,ప్రతి ఒక్క కులస్థులకు న్యాయం చేస్తు,రాష్ట్ర అభివృద్ధికి పాటు పడూతు,తెదేపా కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేశారని,ఇందులో భాగంగ ముస్లిం మైనారిటీలకు పెద్ద పీట వేసినందుకు పెనుకొండ నియోజకవర్గ ముస్లీం మైనారిటీల తరుపున కూటమి ప్రభుత్వానికి షేక్ రియాజ్ భాష ధన్యవాదాలు తెలిపారు.

## కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మెంబర్ గా లక్ష్మణ్ కుటాల






తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మెంబర్ గా లక్ష్మణ్ కటాల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంటప్రసాద్ కు, జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ కు, మరియు కూటమి నాయకులకు నన్ను ప్రోత్సహిస్తూ వెన్ను దన్నుగా నిలుస్తూ నాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఎన్ డి ఎ కూటమి నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరు నా నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మీరు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తాను.మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్యకుమార్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# అసెంబ్లీ సమావేశాల లో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి : కొండి శెట్టి సురేష్

స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు(శుభోదయం న్యూస్): గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు శుక్రవారం రాజధానిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కొండిశెట్టి సురేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 75 వేల మంది ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో, మురికివాడల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో గ్రామీణ వైద్యులు ప్రజలకు చేసిన సేవలను వివరించారు. ఎందరో కరోనా రోగుల ఇళ్లకు నేరుగా వెళ్లి ధైర్యంగా చికిత్సలు అందించింది గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి, పిఎంపి లేనని వివరించారు. జనవాణి కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చారు అని అలాగే యువగళం పాదయాత్రలో గ్రామీణ వైద్యులైన మేము తమరి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే అప్పట్లో గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు తనకు తెలుసని, తాము అధికారంలోకి రాగానే గ్రామీణ వైద్యులుగా ప్రభుత్వ గుర్తింపు ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం అసెంబ్లి సమావేశాల్లో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి అని ప్రభుత్వం కుటమి తో అన్ని సమస్యలు పరీక్షిస్తుంది అని ఇది శుభ పరిణామమన్నారు. వంద రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో ఆలోచించి ప్రభుత్వ పరంగా తమకు గుర్తింపునివ్వాలని కోరారు. అలాగే 108, 104, ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. దానికి డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్. మంత్రి లోకేష్ . ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రకాష్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు జాతీయ ఆర్ఎంపి, పి ఎం పి సంఘాల సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి రామాంజనేయులు జనార్దన్ శ్రీనివాస్ . పి శ్రీనివాస్ వి .శ్రీను కె శ్రీనివాస్ భరద్వాజ్ తెలిపారు. ఆర్ ఎం పి అధ్యక్షులు రామయ్య న్ స్ నాయుడు రాష్ట్ర నాయకులు బాలరాజు.పీ రంగా రావు షేఖ్ వలి సాహెబ్ ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు.






## పకడ్బంధిగా పశు గణన కార్యక్రమం




తనకల్లు, మండల రిపోర్టర్- రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం బొంతలపల్లి గ్రామం నందు ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాతమకంగా ప్రారంభించిన పశు గణన కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గడప గడపకు వెళ్లి గ్రామంలో ఉన్న ప్రతి పశువును చూసి వాటిని జాతుల వారీగా వర్గీకరించి పకడ్బంధిగా గణన చెయ్యడం జరుగుతుంది... పశు సంవర్ధక శాఖ సిబ్బంది విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ గణన చెయ్యడం వలన రాబోవు కాలంలో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టాడానికి ఈ గణన ఉపయోగపడుతుందిని చెప్పారు.... కావున ఈ కార్యక్రమానికి అందరు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయంతం చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంతల పల్లి పశు వైద్య సహాయకులు పి విజయ్ కుమార్ , పశు సంవర్ధక సహాయకులు కే రెడ్డి మణికంఠ ప్రజా ప్రతినిధులు రైతులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటకు వ్యాపిస్తున్న పురుగుతో రైతులు జాగ్రత్త

### రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇవ్వాలి

### అధికారులను ఆదేశించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య(శుభోదయం న్యూస్ ):రాప్తాడు నియోజకవర్గంలో కంది పంటకు ప్రమాదకర పురుగు వ్యాపించిందని.దీని వలన పంట దెబ్బతింటుందని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామ సమీపంలోని సొంత వ్యవసాయక్షేత్రంలో సాగు చేస్తున్న కంది పంటను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అసలు కంది పంటకు ఏ పురుగు ఆశించింది.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ కంది పంటకు ప్రస్తుతం మరూక అనే మచ్చల పురుగు వ్యాపించిందని.. దీని వలన పంట దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీనికి సకాలంలో ఎమామెక్టిన్ బెంజోట్ ఒక లీటర్ నీటికి ఒక గ్రామ్ మరియు డెల్టామెత్రిమ్ ఒక లీటర్ నీటికి ఒక ఎమ్.ఎల్ మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు.మాజీమంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 25వేల ఎకరాల వరకు కంది పంట సాగు చేశారని. పురుగు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలించి.రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పురుగు నివారణకు రైతులు ఇష్టం వచ్చిన మందులతో పిచికారి చేసి మరింత నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అధికారులు సకాలంలో తగిన సూచనలు చేయాలని ఆమె ఆదేశించారు.

## కారుమంచి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుంది! - మంత్రి డోల



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని కారుమంచి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం తూర్పు నాయుడుపాలెంలో తన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిక భవిష్యత్తు దృష్ట్యా గోపిక విచారణ జరుగుతుందని అన్నారు. వైసీపీ నేతలు పరామర్శ పేరుతో ఒంగోలు రిమ్స్ వద్ద చట్టాన్ని తమ చేతిలో తీసుకొలా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. దిశా చట్టం గురించి మాట్లాడుతూ పార్లమెంట్లో బిల్ పాస్ కాలేదని తెలిపారు. వైసిపి నాయకులు ఫేక్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ ఎస్పీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

## ఎం పి బికే పార్థసారథితో సమావేశమైన టిడిపి నాయకులు




శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె. పార్థసారథి ని పెనుకొండ నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి తమసమస్యలను వివరించారు.శనివారం రొద్దం మండలం పరిదిలోని ఆర్ మరువపల్లిలోని ఎం పి బికే పార్థసారథి నివాసం వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు ఎం పిని కలిసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ సమస్యలను బి కే పార్థసారథి దృష్టికి తీసుకొచ్చారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలి : ఆర్డీవో మహేష్




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును పొందాలి అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం రూరల్, అర్బన్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. వీరితోపాటు ధర్మవరం ఇంచార్జ్ ఎమ్మార్వో సురేష్ బాబు కూడా పోలింగ్ బూత్ ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. తదుపరి పోలింగ్ ఓటు నమోదు కేంద్రాలలో అక్కడివారికి తగిన సూచనలు ఇచ్చి జాగ్రత్తగా ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలపడం జరిగిందన్నారు మొత్తం నియోజకవర్గంలోని 295 పోలింగ్ బూత్ నమోదు కేంద్రాలలో 127 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో నియోజకవర్గ వ్యాప్తంగా ఫారం-6 కు60, ఫారం-7 కు 22, ఫారం-8 కు 45 వెరసి 127 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగానే నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో (ధర్మవరం రూరల్ తో కలిపి) ఫారం-6 కు 60, ఫారం-7 కు 22, ఫారం-8 కు 45 వెరసి 127 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇంచార్జ్ ఎమ్మార్వో సురేష్ బాబు,ఈడిటి ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని ఆచూకీ లభ్యం హిందూపురం జి ఆర్ పి పోలీసులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలోని రైల్వేటేషన్ దగ్గరగా డివిఎల్ఆర్ కాలనీ సమీపంలో 2023 సంవత్సరం డిసెంబర్ 28వ తారీఖున ఒక మగ వ్యక్తి రైలు కిందపడి మృతి చెందడం జరిగింది. ఈ కేసును హిందూపురం జి ఆర్ పి పోలీసులు చేదించారు. ఈ సందర్భంగా హిందూపురం హెడ్ కానిస్టేబుల్ ఎర్రి స్వామి మాట్లాడుతూ, చనిపోయిన రోజు మృతుని యొక్క వేలి ముద్రలుతీసి, వేలి ముద్రలో నిపుణులకు పంపగా నిన్నటి దినం అనగా నవంబర్ 8వ తేదీన వే మృతుని యొక్క వివరాలు అందాయని తెలిపారు. మృతుడు బోయ ఆకుతోట నాగరాజు వయసు 38 సంవత్సరాలు అని, కళ్యాణదుర్గం మండలం పాల్వాయి గ్రామములో నివసిస్తున్నారని తెలిపారు. మృతుడు కళ్యాణ్ దుర్గం పోలీస్ స్టేషన్ లో 2008లో ముద్దాయిగా ఉన్నాడని, తదుపరి శిక్ష పడిన తర్వాత శిక్ష అనుభవించి జైలు నుండి రిలీజ్ కావడం జరిగిందన్నారు, అనంతరం ధర్మవరం చుట్టుపక్కల బేల్దారి పని చేసుకుంటూ జీవించేవాడని తెలిపారు. మృతుని తల్లి రామాంజనమ్మ తమ్ముడు రామ్ చంద్ర స్టేషన్లోకి రాగా ఫోటోలు వివరాలు చూపించడం జరిగిందని, తద్వారా మృతుని వివరాలు తెలిసాయని వారు తెలిపారు. చనిపోయిన వ్యక్తి తన కుమారుడిగా తల్లి గుర్తించిందని తెలిపారు.

# నల్లమాడలో చురుకుగా టిడిపి సభ్యత్వ నమోదు
## టిడిపి సభ్యత్వ నమోదుతో అనేక ప్రయోజనాలు



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూరరెడ్డి,ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు నల్లమాడలోని కుటాలపల్లి ఆటో స్టాండ్ వద్ద టిడిపి పార్టీ నాయకులు జోరుగా సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ సభ్యత్వ నమోదు 100 రూపాయలతో చేసుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు.పార్టీ సభ్యునిగా ఉంటే రాబోయే కాలంలో ఏవైనా పదవులు పొందవచ్చు అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు విధిగా ఒక్కొక్కరు 100 సభ్యత్వాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,అరవింద్ బాబు, సి.కుల్లాయప్ప,కేశవరెఢి ఎం.రవికుమార్,కె.బి. మంజునాథ రెడ్డి,డి. హనుమంత్ రెడ్డి,డీలర్ సోమశేఖర్ రెడ్డి,ఎల్. గంగులప్ప,డి.తిరుమలరెడ్డి, ఎం.నరసింహులు,వీర నారప్ప,సి.చిన్న కుల్లాయప్ప, వి.మహేంద్ర నాయక్,జి.దామోదర్, కుంచపు లక్ష్మీనారాయణ, పొరకల అభి,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల్లో దొంగతనం కేసును చేదించిన రూరల్ పోలీసులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : ఈనెల 5వ తేదీన ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం ఎస్సీ కాలనీలో నివాసముంటున్న సాకే ఓబులమ్మ ఇంట్లో బీగాన్ని పగలగొట్టి ఒక బంగారు నెక్లెస్, బంగారు గణేష్ డాలర్, బంగారు చైను, నాలుగు జతల కమ్మలు, అందులో రెండు జతల రాళ్ల కమ్మలు, రెండు జతల సాదా కమ్మలు, మూడు జతల బంగారు మాటీలు, మూడు రాళ్ల బంగారు ఉంగరాలు, ఒక చిన్న బంగారు ఉంగరం కలిపి 6.5 తులాల బంగారం నగలను దొంగలు దోచుకుని వెళ్లారు. ఈ కేసును చాలెంజ్ గా తీసుకున్న రూరల్ పోలీసులు నాలుగు రోజుల్లోనే చేదించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం ఫిర్యాది తన పెద్ద కూతురు పుష్పాంజలి కి ధర్మవరం టౌన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన చందమామ రవికిచ్చి వివాహం జరిపించడం జరిగిందని, పెళ్లయిన మూడు సంవత్సరాలు ఇద్దరు సంసారం చక్కగా కొనసాగిందని, అనంతరం ఇద్దరి మధ్య గొడవల కారణంగా విడిపోవడం జరిగిందన్నారు. అప్పటినుండి ఫిర్యాదు కూతురు పుట్టింట్లో ఉంటున్నదని ఫిర్యాదు అల్లుడు రవి చెడు వ్యసనాలు అలవాటు పడి, గత కొన్ని రోజుల క్రితం నుండి దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకుని ఈనెల 5వ తేదీ రవి తన కూతురికి ఆరోగ్యం బాగాలేదని తెలిసి, చూడడానికి గొట్లూరు గ్రామానికి వచ్చాడు అని, ఫిర్యాది ఇంట్లోని వారు ఎవరు పనులమ్మితం వారు వెళ్లిపోగా ఫిర్యాదు ఒక్కటే ఇంట్లో ఉండి తను కూడా పనిమీద ఇంటి వాకిలికి బీగం వేసి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఇదే అదునుగా చేసుకొని మెల్లగా రవి ఇంటిబిగాన్ని పగలగొట్టి బీరువాలో ఉన్న పై తెలిపిన బంగారు ఆభరణాలు దొంగతనం చేయడం జరిగిందని, అటు తర్వాత పారిపోవడం జరిగిందని తెలిపారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు నాగలూరు గ్రామంలోని బస్టాప్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగలించిన సొమ్మును స్వాధీనం చేసుకొని, కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు. ముద్దాయి రవి పట్టణములోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నాడని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు సిఐ ప్రభాకర్ ను, ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందిని అభినందించారు. ఈ కేసును నాలుగు రోజుల్లో చేదించడం పట్ల రూరల్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతిభ ఘనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నగదు ,ప్రశంసా పత్రాలు పంపిణీ

### డిపో మేనేజర్ సత్యనారాయణ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి కృషిచేసిన, ప్రతిభ ఘనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నగదు, ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్-2024 లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బందికి తన చేతుల మీదుగా నగదు ప్రశంసా పత్రాలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ రాబోయే రోజులలో మరింత పోటీ తత్వముతో పనిచేసి, ఆర్టీసీ డిపోకు మంచి గుర్తింపు తేవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రయాణికులు పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ గౌరవంగా ఉండాలని, తదుపరి కేఎంపిఎల్ పెంచి డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు తెలిపారు. అనంతరం ప్రతిభ ఘనపరిచిన ఎనిమిది మంది ఆర్టీసీ ఉద్యోగులను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ఇరమై (576977 కండక్టర్ ),నరసింహులు(576444 కండక్టర్),జివిఆర్ రెడ్డి (550140 కండక్టర్ ),నాగరాజు(408166 కండక్టర్),యన్ నరసింహులు ( 575754 కండక్టర్ ),పి పోలేరప్ప (408421 డ్రైవర్ ),వి ఆంజనేయులు (577005 డ్రైవర్ ),ఏ ఏ నారాయణ (408915 డ్రైవర్ ) కలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు శ్రీరాములు, జిపి రెడ్డి, నాగ శేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి.
## కాంగ్రెస్ నాయకులు బిల్లే ముత్యాలు డిమాండ్



ధర్మవరం,నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం డివిజన్ కనగానపల్లి నవంబర్ 9 మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శనివారం రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా రాప్తాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు బిల్లే ముత్యాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సబ్ స్టేషన్ ముందు కూర్చుని నిరసన చేపట్టారు. సీఎం చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిల్లే ముత్యాలు మాట్లాడుతూ దీపావళి వెలుగులు అంటూనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారని వెంటనే విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకులేటి నాగేష్, గడ్డం మంజునాథ, పిబి ముత్యాలు, మల్లయ్య, అంకే సన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐటిలో ఎమ్ సిఎ ఫ్రెషర్స్ డే



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని ఎమ్ సిఎ విభాగం ఉత్సాహభరితమైన ఫ్రెషర్స్ డే ఈవెంట్‌ను నిర్వహించింది, కొత్త బ్యాచ్ విద్యార్థులను ఉత్సాహంతో స్వాగతించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, సీనియర్ విద్యార్థులు మరియు సీబీఐటీలో తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్న కొత్తగా చేరిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఫార్చ్యూన్ 500 కంపెనీకి చెందిన సాఫ్ట్‌వేర్ డెవలపర్ శ్రీ టి సందీప్ ముఖ్య అతిథిగా విచ్చేసి రాబోయే విద్యార్థుల కోసం ముందున్న ప్రయాణం గురించి విలువైన అవగాహనలను పంచుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, ఫ్రెషర్‌లకు హృదయపూర్వక స్వాగతం పలికారు మరియు ప్రతిభను పెంపొందించడానికి మరియు సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడానికి సంస్థ యొక్క కృషి ని వివరించారు.డైరెక్టర్ స్టూడెంట్ అఫైర్స్ మరియు ప్రోగ్రెషన్ ప్రొఫెసర్ బి లింగా రెడ్డి



సిబిఐటి యొక్క ఇటీవలి విజయాలను హైలైట్ చేస్తూ, ఉన్నత విద్యా ప్రమాణాలను మరియు సామాజిక మరియు పర్యావరణ విలువలకు నిబద్ధతను నిలబెట్టడానికి సంస్థ యొక్క నిరంతర ప్రయత్నాలను పంచుకున్నారు. పర్యావరణ కార్యక్రమాలు మరియు ఇంధన-పొదుపు పద్ధతుల కోసం సిబిఐటి యొక్క ఇటీవలి ఐ ఎస్ ఓ ధృవీకరణ పొడిగింపును అతను ప్రస్తావించాడు, స్థిరత్వం కోసం ఇన్స్టిట్యూట్ యొక్క అంకితభావాన్ని నొక్కిచెప్పాడు. "మా ప్రయాణం కేవలం విద్యాపరమైన విజయాల గురించి మాత్రమే కాదు, సమాజానికి సానుకూలంగా దోహదపడే బాధ్యతాయుతమైన పౌరులను సృష్టించడం" అని ఆయన అన్నారు.డాక్టర్ ఎన్ఎల్ఎన్ రెడ్డి, సలహాదారు %-% సిడిసి విద్యార్థులు కెరీర్ అభివృద్ధిలో మరింత తెలివిగా ఉండాలని సూచించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎంసీఏ విభాగం అధిపతి డాక్టర్ బి.ఇందిర స్వాగతం పలికారు. ఇతర అధ్యాపకులు డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్, డాక్టర్ ఎం. రాంచందర్, శ్రీ పి కృష్ణ ప్రసాద్, శ్రీ శ్రీనివాస్, శ్రీ పి రాంబాబు, తదితరులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనేక రకాల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి, సీనియర్ విద్యార్థులు సంగీతం, నృత్యం మరియు నాటకాలలో తమ ప్రతిభను ప్రదర్శించి, ఫ్రెషర్‌లకు స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారు. కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్రెషర్స్ డే వేడుక ముగిసింది.

# సిబిఐటి మరియు ఎడ్యుఎక్స్‌పోజ్‌తో అవగాహన ఒప్పందం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి మరియు కెరీర్ అవకాశాలను పెంపొందించడానికి ఎడ్యుఎక్స్‌పోజ్ మరియు సిబిఐటి మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. అధికారిక సంతకాల కార్యక్రమం ఈరోజు సీబీఐటీ క్యాంపస్‌లో జరిగింది మరియు రెండు సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, పరిశ్రమ సంబంధిత వర్క్‌షాప్‌లు మరియు అకడమిక్ లెర్నింగ్ మరియు ప్రొఫెషనల్ స్కిల్స్ మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించిన కెరీర్-ఆధారిత కోర్సులతో సహా అనేక రకాల సహకార కార్యక్రమాలను సులభతరం చేయడం ఎమ్ఓయు లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. సంతకం సందర్భంగా, ప్రొఫెసర్ సి వి నరసింహులు మాట్లాడుతూ, "ఈ ఎమ్ఒయు నేటి పోటీ ఉద్యోగ మార్కెట్ డిమాండ్‌ల కోసం మా విద్యార్థులను సిద్ధం చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఎడ్యుఎక్స్‌పోజ్‌తో సమలేఖనం చేయడం ద్వారా, విద్యార్థుల ఉపాధిని మరియు నైపుణ్యాన్ని పెంచే ఆచరణాత్మక, పరిశ్రమ-సమలేఖన విద్యను అందించడంలో మా నిబద్ధతను మేము బలోపేతం చేస్తున్నాము." అని తెలిపారు. ఎడ్యుఎక్స్‌పోజ్ డైరెక్టర్ పి సందీప్, భాగస్వామ్యం పట్ల ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహకారం విద్యార్థుల అభ్యాసం మరియు కెరీర్ సంసిద్ధతపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. "సి బి ఐ టి విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో సాధికారత సాధించడమే మా లక్ష్యం. ఈ భాగస్వామ్యం కొత్త అభ్యాస మార్గాలకు ద్వారాలు తెరుస్తుంది మరియు పరిశ్రమ పద్ధతులకు విలువైన బహిర్గతం అందిస్తుంది," అని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.ఎన్.ఆర్.ప్రసాద్, శ్రీ కె.గంగాధరరావు, డాక్టర్.ఆర్.మదన మోహన, డాక్టర్.కడియాల రమణ, డాక్టర్.బి.ఇందిర పాల్గొన్నారు.

# సీబీఐటీలో సైబర్ సెక్యూరిటీ మీద కార్యశాల



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సీబీఐటీ సైబర్సెక్యూరిటీ క్లబ్, సటార్క్ క్లబ్ మరియు కెరీర్ డెవలప్మెంట్ సెంటర్ -సిబిఐటి సంయుక్తంగా నిర్వహించిన "సైబర్ సెక్యూరిటీ అన్లాక్డ్ కార్యశాల" ముగింపు వేడుక నేడు ఘనంగా జరిగింది. నవంబర్ 6 నుండి 8 వరకు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీలో కీలక అంశాలపై విపులమైన అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొ. సీవీ. నరసింహులు, సైబర్ సెక్యూరిటీ యొక్క ప్రాముఖ్యతను మరియు విద్యార్థులు ఈ వర్క్షాప్ ద్వారా పొందిన జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. వైస్-ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొ. పీవీఆర్ రవీంద్ర రెడ్డి కూడా, సీబీఐటీ విద్యార్థుల్లో సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు పెంపొందించడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ వర్క్షాప్ కన్వీనర్ మరియు ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ. ఎం. వేణుగోపాలచారి గారు మరియు ఈ వర్క్షాప్ కన్వీనర్ మరియు సిఇటి డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ. సంగీత గుప్త గారు, సైబర్ సెక్యూరిటీలో అంతర శాస్త్ర అవగాహన ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది, మరియు ప్రసంగాలు, వర్క్షాప్ల నుండి వారు పొందిన శ్రేయోభిలాషను వారు తెలియజేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సీబీఐటీ సైబర్ సెక్యూరిటీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాకేష్ గారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యశాల సీబీఐటీ కి, రానున్న కాలంలో సైబర్ సెక్యూరిటీ లో అవగాహన కలిగిన యువతరాన్ని తయారు చేయడానికి తన యొక్క కృషిని తెలియజేస్తుంది అని నిర్వాహకులు తెలిపారు.

# దుర్గమ్మను దర్శించుకున్న జడ్జి




పాపన్నపేట, మండల రిపోర్టర్ - రవి, (శుభోదయం న్యూస్) :మెదక్ జిల్లా జ్యూడిషల్ జడ్జి సిరి సౌజన్య శనివారం ఏడుపాయల వనదుర్గమ్మ ను దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి




విజయవాడ, (శుభోదయం న్యూస్):: రాష్ట్ర రవాణాశాఖ లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు గా పనిచేస్తున్న పలువురికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పలు జిల్లాలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నుండి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు గా పదవులు పొందారు. వీరి పేర్లు బి. చెల్లారావు, ఎస్.శ్రీనివాస్,పి. జె. సురేష్ కుమార్, డి. శ్రీకాంత్ బాబు, ఎన్. సబిత, ఎం. పూర్ణిమ, మహమ్మద్ ఆలీ, ఎన్.లక్ష్మీ శ్రీదేవి అసిస్టెంట్ మోటార్ వెహికల్ నుంచి మోటార్ వెహికల్ గా ప్రమోషన్ పొందినారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లుగా పదోన్నతి పొందారు. ఈసందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళ గొలుసు అపహరణ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని శారద నగర్ లో గుర్తుతెలియని దొంగలు శాంతినగర్ కు చెందిన రాములమ్మ తన బిడ్డ ఇంటికి వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు ముఖానికి మాస్కులు వేసుకొని వచ్చి తన మెడలో ఉన్న 3.50 తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారని బాధితురాలు వాపోయింది. ఈ సందర్భంగా టూటౌన్ పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. వన్ టౌన్, టూ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, రెడ్డప్పలు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి బాధితురాలితో వివరాలను తెలుసుకొని చుట్టుపక్కల ప్రాంతాలలో గాలింపు చర్యలు వేగవంతం చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలను చేపట్టారు. కొన్ని నెలలుగా ధర్మవరంలో చైనీస్ మ్యాచింగ్ ఆగిపోగా, తిరిగి మొదలు కావడంతో పట్టణ మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, మహిళలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

# అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకోండి
## ఎస్ పి ఆఫీసులో ఫిర్యాదు చేసిన మాజీమంత్రి ఉషాశ్రీచరణ్





శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పైన,ఆయన కుటుంబసభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్న తెలుగుదేశం పార్టీ ఐటిడిపి నాయకులు కార్యకర్త లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయంలో అసభ్యకరమైన పోస్టులకు సంబంధించిన ఆధారాలతో మాజీ మంత్రి శ్రీసత్యసాయి జిల్లా వై ఎస్ ఆర్ అధ్యక్షురాలు కే.వి.ఉషాశ్రీచరణ్,వైయస్ఆర్ సీపీ నాయకులు పిర్యాదు చేసారు.

# హైదరాబాదీలకు అలర్ట్:
## 11న ఈ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా బంద్



హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో నవంబర్ 11న తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని సంబంధిత అధికారులు తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరా ఉండబోదని అధికారులు చెప్పారు.హైదరాబాద్ నగరంలోని ఆర్సీపురం,అశోక్ నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, గంగారం, మదీనగూడ, మియాపూర్, బీరంగూడ, అమీన్‌పూర్, ఎర్రగడ్డ, కేపీహెచ్‌బీ, మూసాపేట, చందానగర్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల్లో సోమవారం నీటి సరఫరా ఉండబోదని.. ఈ ప్రాంతాల్లోని ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.సిటీలో అక్రమ నిర్మాణాలపై విరుచుకుపడిన హైడ్రాహైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాపై మరోసారి హైడ్రా విరుచుకుపడింది. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణల కూల్చివేతలపై కొద్ది రోజులుగా నిశ్శబ్దంగా ఉన్న హైడ్రా.. తాజాగా, శనివారం ఫిల్మ్ నగర్ రోడ్డు నెం.12లో బుల్డోజర్లతో విరుచుకుపడింది. అక్కడి ప్రముఖ విగ్రహాల సమీపంలోని నిర్మాణాన్ని నేలమట్టం చేసింది. రెండు జేసీబీల సహాయంతో హైడ్రా సిబ్బంది షెడ్డును కూల్చివేశారు.ఫిల్మ్ నగర్ హౌజింగ్ సొసైటీ రోడ్డును ఆక్రమించి ఫిల్మ్ నగర్ మహిళా మండలి పేరుతో నిర్మాణం చేపట్టి కార్యకలాపాలు నిర్వహిస్తోందని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును పరిశీలించిన హైడ్రా డిప్యూటీ సిటీ ప్లానర్.. మూడు రోజుల కిందట ఫిల్మ్ నగర్ హౌజింగ్ సొసైటీకి నోటీసులు జారీ చేశారు.అనధికారికంగా నిర్మించిన ఫిల్మ్ నగర్ మహిళా మండలి భవనాన్ని 24 గంటల్లో తొలగించాలని ఆదేశించారు. అయితే, ఫిల్మ్ నగర్ హౌజింగ్ సొసైటీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో అనధికారిక నిర్మాణాన్ని కూల్చివేశామని హైడ్రా అధికారులు తెలిపారు. ఆ ప్రదేశంలో ఉన్న విగ్రహాల జోలికి వెళ్లలేదని చెప్పారు.అయితే హైడ్రా కూల్చివేతపై ఫిల్మ్ నగర్ హౌజింగ్ సొసైటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ సొసైటీకి చెందిన 290 గజాల్లో మహిళా మండలి భవనంతో పాటు విగ్రహాలు పెట్టడానికి కేటాయించామని, తాము ఎలాంటి రోడ్డును ఆక్రమించలేదని సొసైటీ కార్యదర్శి ఖాజా సూర్యనారాయణ తెలిపారు. తమ స్థలంలోని నిర్మాణాన్ని హైడ్రా అన్యాయంగా కూల్చివేసిందని వాపోయారు.

## డ్రగ్స్‌పై డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్.. పెనుముప్పుగా మారింది..!




**అమరావతి,:** సోషల్ మీడియా వేదికగా డ్రగ్స్‌పై స్పందించారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. 'రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారింది.. మన ఎన్డీఏ ప్రభుత్వం మునుపటి అవినీతి, నేర పాలన నుండి సంక్రమించిన మరొక వారసత్వ సమస్య, రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. కొంతకాలం క్రితం, విశాఖపట్నం పోర్టులో కొకైన్ షిప్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవడం, దేశంలోని ఇతర చోట్ల పట్టుబడిన డ్రగ్స్‌కు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థతో సంబంధాలు ఉన్నాయని, గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందిందని చూపిస్తుందన్నారు పవన్.. ఈ నేరగాళ్లను కట్టడి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కాగా, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం డ్రగ్స్‌తో పాటు గంజాయి కట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే.. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో యాంటీ నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్), జిల్లాకొకటి చొప్పున మొత్తం 26 నార్కొటిక్స్ కంట్రోల్ సెల్స్ ఏర్పాటుకు మంత్రివర్గం ఉపసంఘం ఆమోదం తెలిపింది. డీజీపీ పర్యవేక్షణలో ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఏఎన్‌టీఎఫ్ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు.. ఇక, మరోసారి డిప్యూటీ సీఎం డ్రగ్స్‌పై ట్వీట్ చేసిన నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వం.. తర్వాత డ్రగ్స్, గంజాయి కట్టడిపై దృష్టిసారించనున్నట్టు తెలుస్తోంది.

## రిజర్వేషన్లను బీజేపీ ఎప్పటికీ అంగీకరించదు.. రాహుల్‌పై షా ఫైర్..



న్యూఢిల్లీ: కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాహుల్ గాంధీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినేత రాజ్యాంగానికి సంబంధించిన నకిలీ కాపీని చూపి అవమానిస్తున్నారని అమిత్ షా మండిపడ్డారు. మైనారిటీలకు రిజర్వేషన్లు అమలు చేయడాన్ని బీజేపీ ఎప్పటికీ అంగీకరించదని షా అన్నారు. " రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపీని చూపించాడు. రెండు రోజుల క్రితం జరిగిన ఓ సమావేశంలో రాజ్యాంగం కాపీని పంపారు. కవర్‌పై భారత రాజ్యాంగం అని ఉంటే, లోపల మాత్రం ఖాళీ పేజీలు మాత్రమే దర్శనమిచ్చాయి. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేశాడు. బీఆర్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ అవమానించింది" అని జార?ండ్‌లో పాలములో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమిత్ షా అన్నారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయించినట్లు చెప్పారు. ఓబీసీలు, దళితులు, గిరిజనుల నుంచి రిజర్వేషన్లు లాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, మైనారిటిలకు ఇవ్వాలని చూస్తోందని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ ఓబీసీ కోటాకు వ్యతిరేకం, ఉలేమాల బృందం కాంగ్రెస్ నాయకులను కలిసిన సందర్భంలో, మైనారిటీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని, పీఎం మోడీ నాయకత్వం ఎప్పటికీ మత రిజర్వేషన్లను అనుమతించదని అమిత్ షా అన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, మీ నాలుగో తరం కూడా ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురాలేదని రాహుల్ గాంధీని అమిత్ షా హెచ్చరించారు. జేఎంఎం నేతృత్వంలోని జార?ండ్‌లోని ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వమని అభివర్ణించారు. 8181 మంది సభ్యులున్న జార?ండ్ అసెంబ్లీకి నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో నవంబర్ 20న 288 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు 23న జరుగుతుంది.

## తిరుమల మాదిరిగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేస్తాం



**అమరావతి,:** తిరుమల మాదిరిగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. శ్రీశైలం మాస్టర్ ప్లాన్ రూపకల్పన కోసం మంత్రులు పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, ఆనం, బీసీ జనార్ధన్ తో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు చంద్రబాబు. సీ ప్లేన్ ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందని, విజయవాడ నుంచి శ్రీశైలానికి 40 నిమిషాల్లో వచ్చామని తెలిపారు. భవిష్యత్ అంతా పర్యాటకానిదే అన్నారు. భవిష్యత్ లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా సీ ప్లేన్ వినియోగం ఏపీ నుంచి ప్రారంభం కానుంది. సీ ప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం న వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రయాణించారు. తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రి వర్గంలో అత్యంత యువకుడు ఆయన అని కొనియాడారు.

## ఈ దేశంలో బీజేపీ ఉన్నంత కాలం ముస్లింలకు రిజర్వేషన్లు దక్కవ్



న్యూఢిల్లీ: దేశంలో మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార?ండ్‌లల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఫలితంగా ఈ రెండు చోట్లా రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికల్లో గెలుపోటములపై వ్యూహ, ప్రతివ్యూహాలను రచించుకుంటోన్నాయి అన్ని పార్టీలు. మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి జార?ండ్‌లో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 44. ప్రస్తుతం ఇక్కడ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అధికారంలో ఉంది. జార?ండ్ ముక్తి మోర్చా- కాంగ్రెస్- వామపక్షాల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయకత్వాన్ని వహిస్తోన్నారు. నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతలుగా జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీఏ, ఇండియా కూటమి. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జేఎంఎం-కాంగ్రెస్- వామపక్షాలు ఈ సారి అధికారంలోకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరాలని ఎన్డీఏ ప్రయత్నాలు సాగిస్తోన్నాయి. మొత్తంగా 2.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.31 కోట్ల మంది పురుషులు, 1.29 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. కాగా 11.84 లక్షల మంది తొలిసారిగా ఓటు వేయనున్నారు. వీరిలో యువ ఓటర్ల సంఖ్య 66.84 లక్షలు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. పాలము జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. జార?ండ్ ముక్తి మోర్చా- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. మత రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ ధ్వజమెత్తారు. ముస్లిం సంతుష్టికరణకు ప్రాధాన్యత ఇస్తోన్నాయంటూ ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లను దీనికి ఉదాహరణగా చూపించారు అమిత్ షా. ముస్లింల కోసం ఓబీసీలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీల ప్రయోజనాలను కాంగ్రెస్ పణంగా పెడుతోందంటూ మండిపడ్డారు. వీరికి దక్కాల్సిన రిజర్వేషన్లల్లో కోత పెట్టి ముస్లింలకు పంచుతోందంటూ నిప్పులు చెరిగారు. ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి మతపరమైన రిజర్వేషన్లను తాము అమలు చేయబోమని అమిత్ షా తేల్చి చెప్పారు. బీజేపీ ఉన్నంత కాలం ఈ దేశంలో మతం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. తమకు 10 శాతం మేర రిజర్వేషన్లను కల్పించాలంటూ కొంతమంది ఉలేమాలు మహారాష్ట్రలో కాంగ్రెస్ నేతలను కలిసి వినతిపత్రం ఇచ్చారని అన్నారు. ఓబీసీలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లను కల్పించారని, దీన్ని తొలగించడం లేదా కోత పెట్టే హక్కు ఎవరికీ లేదని అమిత్ షా అన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించాలనే ఆలోచనను విరమించాలని రాహుల్ గాంధీకి హెచ్చరించారు. కాంగ్రెస్‌ను ఓబీసీ వ్యతిరేక పార్టీగా అభివర్ణించారు అమిత్ షా. అధికారంలో ఉన్నన్ని రోజులూ ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. రిజర్వేషన్లపై 1950లో కాకా కేల్కర్ కమిటీ నివేదిక ఇస్తే ఇప్పటివరకు దాని ఆచూకీ తెలియట్లేదని అన్నారు. మండల్ కమిషన్ నివేదికను అమలు చేయడానికి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అడ్డుకున్నారని ఆరోపించారు.

# హిందువుల మనోభావాలను గాయపరచకండి!



తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా హిందూ వ్యతిరేక పాలన కొనసాగుతోంది. పోలీసుల తీరు రజాకార్లను గుర్తు చేస్తోంది. ముఖ్యంగా హిందూ దేవి దేవతలకు రక్షణ కరువైపోయింది. ఒకటి కాదు రెండు కాదు.. వరుసగా పదుల సంఖ్యలో రాష్ట్రంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. కానీ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోంది. ఇదే అదునుగా ఇటీవల కాలంలో హిందూ వ్యతిరేక శక్తులు రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు చేస్తూ.. విగ్రహాలను ధ్వం సం చేస్తున్నాయి. దుండగులు బరితెగించి ప్రవర్తిస్తూ... దేవాలయాలను అపవిత్రం చేస్తు న్నారు. పండుగలను లక్ష్యంగా చేసుకొని హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నారు. ప్రణాళిక బద్ధంగా హిందు త్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం కొనసాగిస్తున్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరం.

### ఈ దాడులు పిచ్చివాళ్ల పనా?

దాడికి పాల్పడ్డ దోషులకు మద్దతు పలు కుతూ పోలీసులు వ్యవహరిస్తున్న తీరు హిం దువుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే హోం శాఖ కూడా ఉన్నప్పటికీ వరుస దాడుల ఘటనపై స్పందించకపోవడం బాధాకరం. పైగా దేవాలయాలపై, విగ్రహాలపై దాడులు చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాల్సింది పోయి.. వారిపై పిచ్చివారిగా సర్టిఫికెట్ జారీ చేయడంతో హిందుత్వంపై రెట్టింపు స్థాయి లో దాడులకు ప్రేరేపిస్తున్నట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. దుండగులు దొంగలని, పిచ్చివారని, ఆకలితో ప్రసాదం కోసం వచ్చారనే కట్టు కథలు హింసా వాదులకు మరింత బలాన్ని చేకూరుస్థాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్రంలోని శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్న అసాంఘిక శక్తుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యతనిస్తూ ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికం. ఉగ్రవాదులను ఉక్కుపాదంతో అణచివేయా ల్సిన ప్రభుత్వం.. ఉదాసీనంగా వ్యవహరించి ఓట్ల కోసం ఆత్రం పడటం తగదు.

### మందిరాలపై మూకుమ్మడి దాడులు..

భాగ్యనగరంలోని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం సంతోష్‌నగర్ రక్షాపురంలో హిం దూ వ్యతిరేక శక్తులు అర్ధరాత్రి సమయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దుర్గా నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేశారు. సికింద్రాబాద్ కుమ్మరి వాడలో గల ముత్యాలమ్మ మందిరంలో అ మ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అంబ ర్‌పేటలో మహంకాళి అమ్మవారి విగ్రహం ధ్వంసం చేశారు. పంజాగుట్టలో పోచమ్మ తల్లి విగ్రహం ధ్వంసం చేశారు. యాకత్‌పుర నియోజకవర్గంలోని హిందువుల ఐక్యతను చాటే వీడియో స్టేటస్‌లో పెట్టుకున్నందుకు బ్రాహ్మణివాడి బస్తీలో కిషన్ యాదవ్ అనే బాలుడిని చంపేందుకు కుట్ర చేశారు. మూ కుమ్మడిగా బాలుడి ఇంటిపై దాడి చేసి తీవ్రం గా చితకబాదారు. తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేశారు. అయినప్పటికీ బాధిత బాలుడి పైనే కేసు నమోదు చేశారు. కానీ దాడి చేసిన వ్యక్తుల పై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం నగర పోలీసుల ప్రత్యేకత. రాష్ట్రవ్యాప్తంగా కూడా అనేక ఘటనలలో దేవతా విగ్రహాల ధ్వంసం కార్యక్రమాలు, అధికారులు కూడా హిందువులపైనే దాడులు చేయడం హిందూ యువకులపై జిహాదీ మూకలు దాడికి పాల్పడినా అధికార యంత్రాంగం చూస్తూ ఊరకుండిపోవడం జరుగుతోంది.

### భద్రత గాలికొదిలేసి..

అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుకొని ఉన్న శంషాబాద్‌లో కూడా హిందూ దేవాలయాలు దాడులకు గురవుతున్నాయి. శంషా బాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో నవగ్రహాలను ధ్వంసం చేశా రు. అయితే, అలవాటులో భాగంగా ఆ విగ్రహాలను కూడా పిచ్చివాడే ధ్వంసం చేశాడని పోలీసులు స్టేట్మెంట్ ఇవ్వడం గమ్మత్తైన విషయం. ప్రభుత్వం హిందువుల మనోభావాలతో ఆటలాడుకుంటోంది అనడానికి ఇం తకు మించిన సాక్ష్యం మరొటి లేదు.

### ఆ పోలీసులను సస్పెండ్ చెయ్యాలి!

భాగ్యనగరంలో పోలీసులు మరీ ఘోరంగా వ్యవహరిస్తున్నారు. హిందువులను రకరకాల కేసులలో ఇరికించి వేధింపులకు గురి చేస్తు న్నారు. హిందూ వ్యతిరేక కార్యకలాపాలు శిక్షణ పొందిన వాళ్ల పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా, భక్తులపై లాఠీఛార్జ్ చేసి హిందువులను భయభ్రాంతులకు గురిచేయడం గర్హనీయం. పోలీసు శాఖ సికింద్రాబాద్‌లోని మెట్రో పాలీస్ హోటల్లో ఉగ్రవాద శిక్షణ పొందిన దాదాపు 150 మందిని అరెస్టు చేయడంలో ఘోరంగా విఫలమైంది. ఇది పోలీసుల పనితనానికి నిదర్శనంగా చెప్ప వచ్చు. చట్టాన్ని ఉల్లంఘించి సికింద్రా బాద్‌లో లాఠీ చార్జీ చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి. దేవాలయాలపై వరుస దాడులు నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలి. దోషు లను గుర్తించి, వెంబడే కఠినంగా శిక్షించాలి.

# కఠిన శిక్షలుంటేనే.. కల్తీని అరికట్టగలం!



ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్‌లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్‌లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్‌లోని మరో హోటల్‌లో చికెన్ మండి తిన్న పలువురు తీవ్ర కడుపు, తలనొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసే వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్‌ను మూసివేసి.. ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్ప, ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. హోటళ్లు, ఫుట్ పాత్‌లపై నోరూరించే, ఘుమఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. వాటి యజమానులు కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి.. వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనె లు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు.

### తీవ్ర అనారోగ్యం బారిన..

కలుషిత ఆహారం కారణంగా ప్రతిరోజూ ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పరిస్థితి చేయి దాటి ప్రాణాలు కోల్పోతున్న సంద ర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం తినడం వల్ల అతిసారం నుంచి కేన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమ స్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదా ర్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధు లతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది.

### తనిఖీలు నిర్వహిస్తున్నా..

గత కొన్ని నెలలుగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్ని గుర్తించారు. వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంట శాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

### కఠిన శిక్షలు అమలైతేనే ఫలితం!

వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థా లు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపా రాన్ని కొనసాగిస్తున్నారు.

### చట్టంలో సెక్షన్లు ఉన్నప్పటికీ..

ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం, నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేండ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. అందుకే పూర్తిస్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్‌లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభి ప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

### ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలనిస్తాయా?

కల్తీ ఆహారానికి సంబంధించి వరుస ఘటనలు వెలుగుచూస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత.. మయోనీస్‌తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి.. రాష్ట్ర ప్రభుత్వం మయోనీస్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహి స్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టిం గ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అ యితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా.. కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టా రెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# బలవంతుడిదే రాజ్యం.. తలొంచిన కమల..



"తమది ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్య దేశంగా తమకు తామే కితాబు ఇచ్చుకుంటూ గొప్పలు చెప్పు కొనే అమెరికాలో, ఇప్పటివరకు ఒక మహిళను అధ్యక్షురాలిగా ఎన్నుకోలేని దుస్థితి. దీనినే మనం "పేరు గొప్ప ఊరుదిబ్బ" అంటాం. మంచి విద్యార్హతలు, విశేషమైన పరిపాలనా అనుభవం. దేశానికి ఉపాధ్యక్షురాలిగా విశేష సేవలు చేసి ప్రశంసలు పొందిన మహిళ కమలా హారిస్ ఓటమి చెందడం ఆశ్చర్యం. దాదాపు అన్ని ప్రీపోల్ సర్వేలు ఆమె ఈ సారి అధ్యక్ష పీఠం ఎక్కడం ఖాయం అంటూ ఊదరగొట్టాయి. ముఖాముఖి వాగ్దాటిలో కూడా ట్రంప్‌ను కమలా హ్యారిస్ నిలవరించింది. మంచి వక్తగా పలువురి మన్ననలు పొందింది. అయినా ఇలా ఎందుకు జరిగింది? లోపం ఎక్కడుంది? కమలా హారిస్ ఓటమి అనేక ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాజకీయ నాయకత్వంలో లింగ సమానత్వానికి అమెరికాలో చోటు లేదా? అత్యున్నత అధ్యక్ష పదవికి మహిళలు పనికిరారా? గొప్ప ప్రజాస్వామిక దేశంలో రాజకీయ రంగంలో మహిళల ఎదుగుదలకు అడ్డంకులేమిటి?

ఇదేం ప్రజాస్వామ్యం!

అమెరికాలో మహిళలు 20వ శతాబ్దం ప్రారం భంలో రాజకీయ ప్రాతినిధ్యానికి పోరాటం చేశా రు. 1920లో రాజ్యాంగానికి 19వ సవరణను ఆమోదించడం ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. అయితే, సుమారు శతాబ్దం పాటు రాజకీయ కార్యాలయాలలో మహిళలకు ప్రాతినిధ్యం నామమాత్రంగా ఉంది. 2023 నాటికి, మహిళలకు కాంగ్రెస్ స్థానాలలో కేవలం 28 శాతం మాత్రమే అవకాశం దక్కింది. జనా భాలో (సుమారు 50.5%) మహిళలు ఉన్నా .. పార్టీలలో అధికార పదవులకు మహిళలకు ఇవ్వడానికి అమెరికా సమాజం ముందుకు రాలేదు. పార్టీ నాయకత్వంలో, ప్రభుత్వ పదవుల్లో మహిళలకు గుర్తింపు లేదు. ఇది మహిళల పట్ల అమెరికా వ్యవస్థ చూపుతున్న వివక్ష కాదా! ఇదేం ప్రజా స్వామ్యం. ఇదేమి అగ్రరాజ్య లక్షణం? మొదటి సారి మహిళా అధ్యక్షురాలిగా 1972లో డెమొక్రాటిక్ నామినేషన్ కోసం ఒక మహిళ పోటీ చేసినప్పుడు ఈ చర్చ ముందుకు వచ్చింది. అప్పటి నుండి, హిల్లరీ క్లింటన్, ఎలిజబెత్ వారెన్ వంటి ప్రముఖ వ్యక్తులు అధ్యక్షత్వాన్ని కోరారు. కానీ ఎవరికీ ఈ అధ్యక్ష పీఠం దక్కలేదు. 2016లో క్లింటన్ అభ్యర్థన ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచింది. ఆమె ప్రజా ఓటును గెలిచినా, ఎలక్ట్రోరల్ కాలేజీలో ఓడిపోయింది. ఇది కేవలం ఓటరు మద్దతుకు మించి ఉన్న వ్యవస్థాపక సవాల్‌గా అక్కడ ఎన్నికల వ్యవస్థ నిర్మాణం అలా ఉంది.

ట్రంప్‌పై అనేక అభియోగాలు..

కమలా హారిస్‌తో పోలిస్తే ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవికి సరితూగుతాడా!? నిజానికి కమలా హారిస్ కంటే డొనాల్డ్ ట్రంప్ ఎందులో గొప్ప? ఆయన బడా వ్యాపారవేత్త. కానీ వ్యాపారంలో నిజాయితీ లేదు. అత్యధిక ధనవంతుడు. అయినా ప్రభుత్వానికి ట్యాక్సులు ఎగ్గొడతాడు. ట్రంప్ వ్యక్తిగతంగా నిజాయితీ లేని స్త్రీలోలుడు. అనేక లైంగిక కేసులు తన పైన ఉన్నాయి. అమెరికాలో పలు కోర్టులలో అనేక ఆర్థిక నేరాల్లో నిందితుడు. వ్యాపారంలో మోసపు ఎత్తుగడలు వేయడం ఆయనకు హాబీ. వ్యాపార లెక్కలు అంతా ఫేకే. ట్యాక్సుల ఉల్లంఘన, ఎగవేతలూ మామూలే. తన క్రింద పనిచేసే మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపు కేసులు ఉన్నాయి. లంచాలు ఇచ్చి కేసులు లేకుండా చేసుకోవటంలో దిట్ట. అనేక సార్లు ట్రంప్ ప్రవర్తనపై కోర్టు మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో తన ప్రత్యర్థులను గౌరవించడు. మహిళ అని మొహం కూడా చూడకుండా దూషణలు చేశారు. కమలా హారిస్ రంగును హేళన చేశాడు., ఆమె డ్రస్‌పై కూడా కామెంట్ చేశాడు.. తన ఆకారం అందం చూసుకోడు గానీ ఇతర మహిళలపై బాడీ షేమింగ్ కామెంట్లు చేస్తాడు. ఒకరకంగా మహిళలను గౌరవించని సంస్కార హీనుడు ట్రంప్.

అమెరికాలో వ్యవస్థాపక అడ్డంకులు..

అమెరికాలో మహిళల ప్రాతినిధ్యానికి అనేక వ్యవస్థాపక అడ్డంకులు ఉన్నాయి. ఎన్నికల మార్గదర్శకత్వం లేదు. మహిళా పార్టీల నిర్మాణాలు తక్కువ. స్థాపిత రాజకీయ నెట్‌వర్క్‌ల నుండి మద్దతు లభించలేదు. పార్టీలో, ప్రభుత్వంలో మహిళా నాయకుల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ప్రచార నిధులు పెద్ద అడ్డంకి. అమెరికా రాజకీయ ప్రచా రాలు ఖరీదైనవి. మహిళలకు తమ పురుష సహచరుల కంటే ఫండింగ్ వనరులు చాలా తక్కువ లభించాయి. అమెరికా పేరుకే అగ్రరాజ్యం. అక్కడ మహిళల లైంగిక వేధింపులు తక్కువ కాదు. వ్యభిచారం, డ్రగ్, గన్ కల్చర్ ఎక్కువ. నల్లవారి పట్ల జాతి వివక్షత ఇప్పటికీ కొనసాగుతోంది. సామాజిక, ఆర్థిక రాజకీయాలలో మహిళలు బాగా వెనుకబడి ఉన్నారు. భారతీయుల ప్రతిభ అంటే గిట్టదు. వారి వివాహ వ్యవస్థ విడాకులు లేకుండా దీర్ఘకాలం దాంపత్య జీవితం గడపగలగడంపై వారికి అసూయ. భారతీయులు తమ సంపాదనను పొదుపుగా వాడటంపై స్థానిక అమెరికా ప్రజలకు ఈర్ష. అందుకే భారతీయ మూలాలు ఉన్న కమలా హారిస్ ఓటమికి అనేక కారణాలలో ఇవి కూడా తోడ్పడ్డాయి.

ట్రంప్ ఉద్ధరిస్తాడనటం భ్రమే!

అమెరికాలో ఒక మహిళా అధ్యక్షురాలిగా కమలా హారిస్ ఓడినా...ట్రంప్ గెలిచినా, అమెరికా గొప్పతనం ఇకముందు కూడా వెలిగి పోతుంది అనుకోవడం ఒట్టి భ్రమ మాత్రమే. ట్రంప్ అమెరికాను ఉద్ధరిస్తాడు అనుకోవడం భ్రమే. ఎందు కంటే... ఆర్థికంగా అమెరికా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అనేక కంపెనీలు, బ్యాంకులు దివాలా తీశాయి. చైనా ఉత్పత్తులతో పోటీపడే పరిస్థితి లేదు. అమెరికా డాలర్ వన్నె తగ్గింది. అనేక మందికి కొవిడ్ తర్వాత ఉద్యోగాలు రోజుకు వేల సంఖ్యలో ఊడుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ నోటి దురుసుతనంతో యూరప్ సంబంధాలు కూడా అంతంత మాత్రమే. ఇతర దేశాలకు అమెరికా పరిశ్రమలు వలస పోతున్నాయి. రష్యా, చైనా, ఇండియా నార్త్ కొరియా, జపాన్ బంధాలు బలపడుతున్నాయి. పాలస్తీనా సమస్య తీరకపోవడానికి అమెరికా ఏకపక్ష స్వార్థ ప్రయోజనాలే కారణం. ట్రంప్ వల్ల నెతన్యాహు యుద్ధంలో మరింతగా రెచ్చిపోనున్నాడు. ట్రంప్ ఇజ్రాయిల్‌కి మొదటి నుండి మద్దతు పలుకుతుంది. యుద్ధం ట్రంప్ వల్ల మరింతగా గల్ఫ్‌కు పాకి ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా...? రాబోయే కాలమే తీర్పు చెబుతుంది.

## తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపేందుకే రైతు దీక్ష..



**హైదరాబాద్, :** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ రైతు గర్జన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు సునీతా రెడ్డి, చింత ప్రభాకర్, మాణిక్ రావు, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలని కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు బంధు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ళ కోసం రైతు దీక్ష చేస్తున్నాం.. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపేందుకే రైతు దీక్ష చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో చెప్పని ఎన్నో పథకాలు రైతుల కోసం కేసీఆర్ పెట్టారు.. రైతుల సీఎం కేసీఆర్ అని ఇతర రాష్ట్రాల్లోనూ అన్నారని హరీష్ రావు తెలిపారు. భూతుల సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచారు.. ఆరు గ్యారెంటీలు అమలు చేసిన అని మహారాష్ట్రలో రేవంత్ చెపుతున్నారు.. అందరిని మోసం చేసి మహారాష్ట్రలో అబద్దాలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మోసం చేశారు.. రుణమాఫీ చేయలేదని అడిగితె దేవుళ్ళ మీద ఒట్లు పెట్టారు.. దేశంలో దేవుడిని మోసం చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి వచ్చాక గ్యారెంటీలకు, బాండ్ పేపర్లకు విలువ లేకుండా పోయింది.. ఆరు గ్యారెంటీలని కాంగ్రెస్ ఓట్లను డబ్బాలో వేసుకుందని దుయ్యబట్టారు. ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేసింది.. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారు.. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కొట్లాడితేనే కొంచమైనా రుణమాఫీ అయింది.. పంద్రాగస్టు రుణమాఫీ చేస్తానని తనతో ఛాలెంజ్ విసిరాడని.. వాయిదాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తీవ్ర విమర్శలు చేశారు. మూసీ మురికికి కారకులు కాంగ్రెస్, టీడీపీ నేతలు అని హరీష్ ఆరోపించారు. ఆంధ్ర బాబుల బ్యాగులు మోసి.. తెలంగాణ ఉద్యమకారుల మీద తుపాకీ పెట్టారని రేవంత్ పై మండిపడ్డారు. నీ సవాల్‌కు రెడీ.. ఎక్కడ ఇళ్లు కూలగూడితే అక్కడ నుంచి చేద్దాం.. రేవంత్ రెడ్డి డైవర్శన్ పాలిటిక్స్ చేస్తున్నారని హరీష్ రావు వ్యాఖ్యానించారు. రేవంత్ ది తిట్లు అయితే.. బీఆర్ఎస్‌ది కిట్ల సర్కార్ అని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదు.. మూసీ మురికి కంటే రేవంత్ నోటి కంపు ఎక్కువగా ఉందని విమర్శించారు. మాటలు కాదు.. ప్రజలకు చేతలు చూపించు అని అన్నారు. రేవంత్ అందితే జుట్టు.. లేదంటే అబద్దాలు మాట్లాడుతున్నాడు.. సీఎం సోయితో మాట్లాడాలని పేర్కొన్నారు. సీఎం ఖుర్చీకి విలువ లేకుండా చేస్తున్నాడని దుయ్యబట్టారు. రైతుల ధాన్యం ఎప్పుడూ కొంటారో చెప్పాలి.. ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. కల్లాల వద్దకు సీఎం, మంత్రులు రావాలి.. రైతుల గోస తెలుస్తుందని పేర్కొన్నారు. రేవంత్ మహారాష్ట్రకు డబ్బు మూటలు పంపే పనిలో ఉన్నారు.. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ అర్థమైంది.. మహారాష్ట్రలోనూ ఓటమి తప్పదని హరీష్ రావు తెలిపారు.

## 2025లో తెలంగాణ సెలవులు ఇవే...

### ఆదివారంలో కలిసిన నాలుగు పండగలు: ఆ నెలల్లో ఒకే హాలిడే




**హైదరాబాద్, :** వచ్చే సంవత్సరంలో సెలవుల జాబితాను విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. దీనికి సంబంధించన ఓ నోటిఫికేషన్ కొద్దిసేపటి కిందటే జారీ అయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. మొత్తం 27 సాధారణ సెలవులు, 23 ఆప్షనల్ హాలిడేలు ఇందులో ఉన్నాయి. సంక్రాంతి, హోలీ, దసరా, దీపావళి, క్రిస్మస్‌లతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలో లాంగ్ వీకెండ్స్ వచ్చాయి. ఇక గణతంత్ర దినోత్సవంతో పాటు ఉగాది, శ్రీరామనవమి, మొహర్రం పండగలు ఆదివారం నాటి సెలవులో కలిసిపోయాయి. సాధారణ పండగల కేటగిరీలో జనవరి 1- బుధవారం, జనవరి 13 భోగి- సోమవారం, జనవరి 14 సంక్రాంతి- మంగళవారం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం- ఆదివారం వచ్చాయి. ఫిబ్రవరిలో ఒకే ఒక్క సెలవు రావడం గమనార్హం. ఆ ఒక్కటి మహా శివరాత్రి. ఫిబ్రవరి 26వ తేదీన బుధవారం ఈ పండగ ఉంటుంది. మార్చి 14 హోలీ- శుక్రవారం, మార్చి 30 ఉగాది- ఆదివారం, మార్చి 31 రంజాన్- సోమవారం, ఏప్రిల్ 5 బాబూ జగ్జీవన్ రామ్ జయంతి- శనివారం, ఏప్రిల్ 6 శ్రీరామ నవమి- ఆదివారం, ఏప్రిల్ 14 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి- సోమవారం, ఏప్రిల్ 18 గుడ్ ఫ్రైడే-శుక్రవారం జరుపుకోవాల్సి ఉంటుంది. మే నెలలో ఒక్క హాలిడే కూడా లేదు. జూన్ 7 బక్రీద్- శనివారం, జులై 6 మొహర్రం- ఆదివారం, జూన్ 21 బోనాలు- సోమవారం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం- శుక్రవారం, ఆగస్టు 16 శ్రీకృష్ణాష్టమి- శనివారం, ఆగస్టు 27 వినాయక చవితి- బుధవారం షెడ్యూల్ అయ్యాయి. సెప్టెంబర్ 5 మిలాడినబి- శుక్రవారం, సెప్టెంబర్ 21 బతుకమ్మ వేడుకలు ప్రారంభం- ఆదివారం, అక్టోబర్ 2 గాంధీ జయంతి- గురువారం, సెప్టెంబర్ 3 విజయదశమి- శుక్రవారం, సెప్టెంబర్ 20 దీపావళి- సోమవారం, నవంబర్ 5 కార్తీక పౌర్ణమి/గురునానక్ జయంతి- బుధవారం, డిసెంబర్ 25 క్రిస్మస్- గురువారం సెలవులు ఉంటాయి.

## దేశంలో ఏపీలోనే సీ ప్లేన్ తొలిసారి..

## ఈ మూడు రూట్లలో సర్వీసులు..




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీ ప్లేన్ సర్వీసులకు రంగం సిద్ధం చేసింది.. ఇప్పటికే విజయవాడ-శ్రీశైలం మధ్య ట్రయల్ రన్ విజయవంతం అయ్యింది.. ఈ రోజు లాంఛనంగా ఆ సర్వీసులను ప్రారంభించి శ్రీశైలం వెళ్లనున్నారు సీఎం చంద్రబాబు.. ఇక, విజయవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశంలోనే సీ ప్లేన్ తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ నుంచే ప్రారంభం అన్నారు.. కొన్ని మార్గదర్శకాలు మార్చి సామాన్యులకు అందుబాటు ధరలో ఉండేట్లు స్కీం ను రూపొందిస్తున్నాం అన్నారు.. ఎయిర్ పోర్ట్ కట్టాలంటే కనీసం 500 ఎకరాల అవసరం లేకుండా వాటర్ ఏరో డ్రోమ్స్ సహాయంతో ఎయిర్ ట్రావెల్ కు అవకాశం ఉందన్నారు.. ఉడాన్ స్కీం ద్వారా వయబిలిటీ గ్యాప్ ఫండ్ కూడా ఉంది.. టూరిజం కూడా సహకరిస్తే ఇంకా వేగంగా ముందుకు వెళ్తాం అన్నారు.. ఇక, ప్రస్తుతానికి విజయవాడ - శ్రీశైలంతో పాటు విజయవాడ - నాగార్జున సాగర్, విజయవాడ - హైదరాబాద్ రూట్‌లు కన్ఫర్మ్ అయ్యాయి అని వెల్లడించారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంతంలో రాజధాని అమరావతికి కనెక్ట్ చేసే విధంగా మరిన్ని స్టేషన్ లు అభివృద్ధి చేస్తాం అన్నారు.. రెగ్యులర్ ట్రావెల్ కు మరో మూడు నాలుగు నెలల సమయం పడుతుందన్నారు.. అయితే, ప్రస్తుతం ఇది ట్రయిల్ మాత్రమే.. ధరలు, ట్రిప్ ల వివరాలకు మరింత సమయం పట్టే అవకాశం ఉందన్నారు.. సీ ప్లేన్ ఆపరేషన్స్ కు కేవలం రాష్ట్రాన్నే కాదు దేశ గతినే మార్చే శక్తి ఉందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. చంద్రబాబు సూచన మేరకే పాలసీలో కొన్ని మార్పులు చేసి అందుబాటులోకి తెచ్చాం.. చంద్రుడు మన ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు నిత్య పున్నమి ఉంటుందని పున్నమి ఘాట్ సాక్షిగా చెబుతున్నా అంటూ సీఎం చంద్రబాబుపై పొగడ్తల వర్షం కురిపించారు.. అతి చిన్న దేశం మాల్దీవుస్ లో సీ ప్లేన్ ద్వారా చాలా ఆదాయం వస్తుంది.. అలాంటిది 140 కోట్ల జనం, 1350 దీవులు ఉన్న భారత దేశంలో సీ ప్లేన్ ఆపరేషన్స్ ఒక విప్లవం కానున్నాయన్నారు.. అందుకు అమరావతినే మొదటి వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.

# కార్మికవర్గాన్ని పోరుబాటకు నెట్టే ట్రంప్ గెలుపు!



అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ గెలిచాడు. గురువారం రాత్రి వరకు 87శాతం ఓట్ల లెక్కింపు జరిగే సమయానికి 538 ఎలక్టరల్ ఓట్ల కాలేజీ స్థానాలలో ట్రంప్ 295 చోట్ల, కమలాహారిస్ 226 చోట్ల గెలుపు లేదా ఆధిక్యంలో ఉన్నట్లు తేలింది. ట్రంప్ గెలుపు ఖాయంగా మారినప్పటికీ లెక్కింపు ఇంకా పూర్తి కాలేదు. అందువలన ఎన్నికల ఫలితాల గురించి ఎవరు చెప్పినా ప్రాథమిక పరిశీలన మాత్రమే. పూర్తి సమీక్షకు ఇంకా వ్యవధి పడుతుంది. గెలిచిన వారిని వీరులు శూరులు అని పొగడటం మీడియాలో సహజంగా జరిగేదే ! ఇప్పుడూ అదే జరుగుతోంది. ఇప్పటి వరకు వెల్లడైన వివరాలను బట్టి ప్రధాన అభ్యర్థులిద్దరికీ గత ఎన్నికల కంటే ఓట్లు తగ్గాయి. ట్రంప్కు ఇరవై లక్షలు, కమలకు కోటీ 30 నుంచి నలభై లక్షల వరకు తగ్గుతాయని అంచనా. దీన్ని బట్టి డెమోక్రటిక్ పార్టీ ఓడిందో రిపబ్లికన్ పార్టీ గెలిచిందో ఎవరికి వారు అర్థం చేసుకోవచ్చు. గత ఎన్నికల్లో జోబైడెన్కు 8.128కోట్ల ఓట్లు రాగా ట్రంప్కు 7.422 కోట్లు వచ్చాయి. ఈసారి 87శాతం లెక్కింపు పూర్తయ్యే సమయానికి ట్రంప్కు 7.26 కోట్లు, కమలకు 6.79కోట్ల ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి డెమోక్రటిక్ పార్టీ పట్ల ఓటర్లు ఎంతగా అనాసక్తితో ఉన్నారో స్పష్టమైంది. ఇదే ట్రంప్ గెలిచేందుకు తోడ్పడింది తప్ప మరొకటి కాదు. రెండు పార్టీల తరఫున కార్పొరేట్ శక్తులు తారసిల్లాయి. ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన ఎలన్ మస్క్, అతగాడి పూర్వపు ట్విటర్ ప్రస్తుత 'ఎక్స్' సామాజిక మాధ్యమం ట్రంప్ గెలుపులో ఒక ప్రధాన పాత్ర పోషించటాన్ని చూసిన వారు ఇద్దరు కార్పొరేట్లు ఈ ఎన్నికల్లో గెలిచినట్లు వ్యాఖ్యానించటం సబబే. ట్రంప్ను ఎందుకు ఓడించాలో డెమోక్రాట్లు గట్టిగా చెప్పారు తప్ప తమను ఎందుకు గెలిపించాలో ఓటర్లకు నచ్చచెప్పలేకపోయారని కొందరు చెబుతున్నారు. ఈ కారణంగానే సానుకూలంగా ఉన్నవారు కూడా ఓటింగ్కు రాలేదని చెప్పవచ్చు. 2018 తరువాత జరిగిన అన్ని జాతీయ ఎన్నికలలో ట్రంప్ ముందుకు తెచ్చిన అజెండాకు వ్యతిరేకంగా ఓటు చేసిన అమెరికన్లు ఇప్పుడు నిరాసక్తత వ్యక్తం చేయటం ఒక విధంగా ఆందోళన కలిగించే పరిణామమే. జోబైడెన్ విఫల విధానాలు, కార్మిక వర్గాన్ని వదిలి కార్పొరేట్లు, ముఖ్యంగా ఆయుధ కంపెనీల యజమానుల సేవలో తరించటం, ఈ ఎన్నికల్లో కూడా ట్రంప్తో పోటీ పడి తాము కూడా




పన్నురేటు తగ్గిస్తామని చెప్పటం వంటి అనేక అంశాలు డెమోక్రాట్ల మద్దతుదార్లను నిరాశకు గురి చేశాయి. అమెరికాలో పన్ను రేటు తగ్గించటం అంటే కార్పొరేట్లకు దోచిపెట్టడం, ఆ మేరకు కార్మికవర్గానికి సామాజిక భద్రతా పథకాలకు కోత పెట్టటం లేదా భారాలు మోపటం తప్ప మరొకటి కాదు. గత నాలుగేండ్లలో నిజవేతన పెరుగుదల స్తంభన లేదా తిరోగమనం, ధరల పెరుగుదలతో జనం సతమతమౌతున్నారు. ఈ అసంతృప్తిని ట్రంప్ తన వాగాడంబరంతో సొమ్ము చేసుకున్నాడు. అమెరికన్లు యుద్ధాల పట్ల విసిగి ఉన్నారు. అందుకే తనకు అధికారమిస్తే యుద్ధాలను అపుతానని ట్రంప్ చెప్పాడు. సాంప్రదాయకంగా డెమోక్రాట్లకు ఓటు వేసే అరబ్బు జాతీయులు ఈసారి ట్రంప్కు వేశారన్న వార్తలు వచ్చాయి. పాలస్తీనాలోని గాజా, పశ్చిమగట్టు, లెబనాన్, ఎమెన్, ఇరాన్పై దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని జోబైడెన్ నిస్సిగ్గుగా బలపరచటమే గాక ఆయుధాలు, నిధులు కూడా పెద్ద ఎత్తున అందచేస్తున్న పూర్వరంగంలో ట్రంప్ మీద ఇష్టం ఉన్నా లేకున్నా జోబైడెన్ మీద వ్యతిరేకతతో ఓట్లు వేసినట్లు చెప్పవచ్చు. నిజానికి ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇజ్రాయిల్ దుర్మార్గాలకు మద్దతు, పలుచోట్ల ఉద్రిక్తతలను రెచ్చగొట్టటం యుద్ధాలకు మద్దతివ్వటం తప్ప వ్యతిరేకించిన దాఖలాలు లేవు. లాటినోలు ఓటింగ్కు దూరంగా ఉన్నారని, వర్ణ వివక్షకు గురయ్యే ఆఫ్రో-అమెరికన్లు కూడా కొందరు ట్రంప్కు ఓటువేశారని, అబార్షన్లను వ్యతిరేకించే రిపబ్లికన్లకు మహిళలు ఎందుకు ఓట్లు వేశారన్నది పరిశీలించాల్సి ఉంది. గతంలో ట్రంప్ అమెరికా కార్పొరేట్లకు అనుకూలంగా చైనాతో వాణిజ్య యుద్ధానికి తెరతీశాడు. దాన్ని బైడెన్ కొనసాగించాడు. ఇప్పుడు ట్రంప్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశాలే ఉన్నాయి. నరేంద్రమోడీకి ట్రంప్ స్నేహితుడు గనుక మనదేశానికి ఒరగబెడతాడని కొందరు చెబుతున్నారు. గతంలో అలాంటి ఆచరణ లేదు. అంతర్గతంగా ప్రాజెక్టు 2025పేరుతో రూపొందించిన కార్పొరేట్ అజెండాను అమలు చేయించేందుకే డాలర్ల మూటలతో ట్రంప్ వెనుక వారంతా నిలిచారన్నది స్పష్టం. దాని అమలుకు పూనుకుంటే మరోసారి అమెరికాలో వాటికి వ్యతిరేకంగా కార్మికవర్గం వీధుల్లోకి రావటం అనివార్యం. అది ఏ రూపంలో ఉంటుందన్నది జనవరిలో ట్రంప్ ముందుకు తెచ్చే అజెండాను బట్టి ఉంటుంది. డెమోక్రాట్ల మీద అసంతృప్తితో ఓటింగ్కు రాని కార్మికవర్గం ట్రంప్ దాడిని చూస్తూ ఊరుకోదు.

# ఏవి మన ప్రాధాన్యతలు




అవసరం.. అనివార్యత ఈ రెండు అంశాలు మనిషిని బాగా ప్రభావితం చేస్తాయి. ఇవే వ్యవస్థలను సైతం శాసిస్తాయి. ప్రభుత్వాలు, పాలకులు కూడా ఈ సూత్రానికి భిన్నంగా వ్యవహరించలేరు. కానీ ఆ క్రమంలో వారి దృష్టి ఏయే వర్గాల వైపు ఉంది? దాని వల్ల ఎవరికి మేలు కలుగుతుందనేది ఇక్కడ కీలకం. నీళ్లు, నిధులు, నియామకాలనే ట్యాగ్లైన్లతో కొనసాగిన తెలంగాణ ఉద్యమం తర్వాత గులాబీ దళపతి కేసీఆరే పదేండ్లపాటు రాష్ట్ర ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన సంగతి మనకు విదితమే. ఆ కాలంలో కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితుడికి సీఎం పదవి, దళితులకు మూడెకరాల భూమి, యువతకు ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి తదితర అనేకానేక ప్రజోపయోగ హామీలన్నీ అటకెక్కగా నూతన సచివాలయ నిర్మాణం, కాళేశ్వరం ప్రాజెక్టు, హైదరాబాద్ ట్యాంక్బండ్పై అమరవీరుల స్థూపం, నగరంలో అనేక ఫ్లై ఓవర్లు, స్టీల్ బ్రిడ్జీల నిర్మాణాలు చకచకా జరిగిపోయాయి. అంతకుముందే సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రగతి భవన్ను నిర్మించారు. ఇవన్నీ వాగ్దాన భంగాలు, నిర్మిత హంగులు. కానీ ఈ రాష్ట్రంలోని ఏ ఒక్క కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వకపోగా, వారితో మాకు ఎలాంటి సంబంధమే లేదని బీఆర్ఎస్ బాస్ కొట్టిపారేశారు. అప్పట్లో పంట నష్టపరిహారం ఊసే లేకుండా పోయింది. పదేండ్ల ఆ పార్టీ ఏలుబడిలో గురుకులాల సంఖ్యను 300 నుంచి రెండు వేలకు పెంచినా, వాటిలో 500కు మించి సొంత భవనాల్లేక పోవటం అప్పటి సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనం. ఉమ్మడి రాష్ట్రంలో పెరిగిన వేతనాలే తప్ప తెలంగాణ వచ్చాక అసంఘటితరంగ కార్మికులకు ఒక్కసారంటే ఒక్కసారి కూడా కనీస వేతన జీవోలను సవరించని ఘనత కేసీఆర్ సర్కారుదే. ఇక్కడే అసలు గమ్మత్తు దాగుంది. 2014 నుంచి 2018 దాకా మనది ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్ర మంటూ ప్రకటించిన 'కారు'సారు, ఆ తర్వాత ఒక్కసారిగా కరోనాతో రూ.రెండు లక్షల కోట్ల మేర ఖజానాకు నష్టం వాటిల్లింది, అందువల్ల దుబారాను తగ్గించండంటూ అధికారులకు హితోపదేశం చేయటం కడు విచిత్రం. అదే సమయంలో పైన చెప్పిన నిర్మాణాలన్నింటినీ చేపట్టడం గమనార్హం. పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడితో తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేరటం లేదనే అభిప్రాయానికొచ్చిన తెలంగాణ ప్రజానీకం గతేడాది 'ఆరు గ్యారెంటీల'తో ముందుకొచ్చిన కాంగ్రెస్కు పట్టంగట్టారు. అప్పటి పీసీసీ చీఫ్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ ఆ పదవిని చేపట్టి వచ్చే డిసెంబరు ఏడు నాటికి సరిగ్గా ఏడాది పూర్తవుతుంది. అయితే ఆ ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవటం హస్తం పార్టీ పాలన తీరుకు అద్దం పడుతోంది. మాజీ సీఎం కేసీఆర్ ఆర్భాటానికి పోయి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే, ప్రస్తుత సీఎం రేవంత్ రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టబోతున్నారనే వార్తలు ఆశ్చర్యకరమే. అక్కడా, ఇక్కడా 'కమీషన్ల కహానీ'లే వినబడుతుండటం గమనార్హం. తెలంగాణ తొలి సీఎం కొత్త సచివాలయాన్ని కడితే, తానేం తక్కువ కాదంటూ నేటి ముఖ్యమంత్రి నూతన శాసనమండలిని నిజాం నిర్మాణ శైలిలో నిర్మిస్తానంటూ గొప్పలకు పోవటం విడ్డూరం. ఉమ్మడి రాష్ట్రంలోని పాత సచివాలయానికి ఇంకో యాభై ఏండ్లు ఢోకా లేదంటూ ఇంజినీర్లు చెప్పినా వినకుండా బీఆర్ఎస్ సర్కార్ దాన్ని కూల్చి కొత్త సెక్రటేరియట్ను కట్టింది, అదీ ప్రజలు అతలాకుతలమైన కరోనా కాలంలో. అధికారిక లెక్కల ప్రకారం దాన్ని కూల్చటానికి, తిరిగి కట్టడానికి సాలీనా రూ.5 వేల కోట్లు ఖర్చయింది. ఇప్పుడు ఆ సచివాలయానికి వాస్తు బాలేదంటూ ప్రధాన ద్వారాన్ని తీసేసి, మరోచోట ఇంకో ద్వారాన్ని నిర్మించబోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనికి రూ.4 కోట్ల ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధమయ్యాయంటే మన పాలకుల ప్రాధాన్యతలు ఎలా ఉన్నాయి? వారి అడుగులు ఎటు పడుతున్నాయో తేలిగ్గానే తెలుసుకోవచ్చు. ఇక్కడ మన ప్రశ్న ఏంటంటే రాష్ట్రంలోని ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, ఇతర అణగారిన వర్గాలు, పేదలకు అవసరమైన పథకాలకు డబ్బుల్లేవని చెబుతున్న పాలకులకు 'పెద్ద పెద్ద నిర్మాణాలకు' పైసలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అందులోని మర్మమేంటి? అంటే ప్రపంచ బ్యాంకు, జికా లాంటి సంస్థలు ఇలాంటి అనుత్పాదక రంగాలకే డబ్బులిస్తాయి తప్ప ప్రజల ఆర్థిక స్వావలంబన, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఒక్క నయాపైసా ఇవ్వవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాధినేతలు కూడా ఆయా సంస్థలు చెప్పే నియమ నిబంధనలు, షరతులకు తానా అంటే తందానా అంటున్నారు తప్పితే ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీ సాక్షిగా శ్వేతపత్రాలు విడుదల చేసి, వాటి కిస్తీలు, వడ్డీల కోసం నెలకు రూ.ఆరు వేల కోట్లు చెల్లిస్తున్నామంటూ లబోదిబోమంటున్న రేవంత్ సర్కారుకు ఈ వైఖరి అస్సలు మంచిది కాదు. ప్రజాపాలన అని చెప్పుకునే సర్కార్ ప్రజల చుట్టూనే ఆలోచించడమే ఉచితం.

## శత్రు దేశాల ఉపగ్రహాల పాలిట డెత్‌స్టార్.. 'స్టార్ వార్స్'తరహాలో సూపర్ వెపన్!

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ ఫ్రాంచైజీ 'స్టార్ వార్స్'చూశారా? అందులో సూపర్ వెపన్ అయిన 'డెత్ స్టార్' అనే అంతరిక్ష కేంద్రం భారీ లేజర్ కిరణాలతో ఏకంగాగ్రహాలనే నామరూపాల్లేకుండా చేయడం గుర్తుందా? అచ్చం అలాగే అంతరిక్షంలోని శత్రు దేశాల ఉపగ్రహాలను నిర్వీర్యం చేసే నిజమైన 'డెత్ స్టార్'ను చైనా శాస్త్రవేత్తలు రూపొందించారు! ఈ దిశగా ప్రయోగాలను కూడా విజయవంతంగా పూర్తిచేశారు!! ఈ అత్యాధునిక ఆయుధానికి సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచినప్పటికీ అంతరిక్షంలో ఉపయోగించేందుకే ఈ తరహా ఆయుధాల అభివృద్ధి జరుగుతున్నట్లుపలు చైనా జర్నల్స్ చెబుతున్నాయి. ఇంతకీ దాన్ని ఎలా రూపొందించారు..అందులో వాడే టెక్నాలజీ ఏమిటి?

### ఎలా పనిచేస్తుందంటే..

సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనం ప్రకారం ఈ సూపర్ వెపన్.. మైక్రోవేవ్ ఎనర్జీ (ఒక రకమైన ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్)ని ప్రసరించే ఏడు 'యంత్రాలను' ఉపయోగిస్తుంది. అంతరిక్షంలో దూరదూరంగా ఉండే ఈ ఏడు యంత్రాలు ఫైబర్ ఆప్టిక్స్ ద్వారా అనుసంధానమై ఉంటాయి. ఒక్కో యంత్రం ఒకే ఒక్క శక్తివంతమైన ఎలక్ట్రో మ్యాగ్నెటిక్‌వేవ్‌ను శత్రు లక్ష్యంపై విడుదల చేస్తుంది. ఇలా ఏడు యంత్రాల నుంచి ఏకకాలంలో ఏడు తరంగాలు విడుదలై నిర్దేశిత లక్ష్యాన్ని నాశనం చేస్తాయి. అయితే ఇలా ఏకకాలంలో లక్ష్యాన్ని ఢీకొట్టాలంటే ఆ యంత్రాల నుంచి తరంగాలు కచ్చితంగా ఒకే సమయానికి విడుదల కావాలి. ఎంత కచ్చితత్వంతో అంటే అవి ఒక సెకనులో 170 లక్షల కోట్లవ వంతు కాలంలో విడుదల కావాలన్నమాట!! ప్రస్తుతం అత్యాధునిక జీపీఎస్ శాటిలైట్లలోని అటామిక్ గడియారాలు కొన్ని వందల కోట్ల ఏళ్లలో ఒకే ఒక్క సెకనును మాత్రమే మిస్ అవుతున్నాయి. వాటికన్నా ఎన్నో రెట్ల కచ్చితమైన కాలాన్ని లెక్కించడం అసాధ్యమని ఇప్పటివరకు భావిస్తుండగా చైనా శాస్త్రవేత్తలు ఈ అడ్డంకిని కూడా అధిగమించారు. గతేడాదే వారు సుమారు 1,800 కిలోమీటర్ల పరిధి నుంచి ఒక సెకనులో 10 లక్షల కోట్లవ వంతు కాలానికి సమానమైన కచ్చితత్వాన్ని సాధించారు. నిర్దేశిత లక్ష్యంలోని ఒకే భాగాన్ని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ తాకేందుకు ఈ ఆయుధంలో లేజర్ పొజిషనింగ్ పరికరాలు కూడా ఉన్నాయి. లక్ష్యం ఉన్న దూరం, దాన్ని




ఢీకొట్టేందుకు అవసరమైన కచ్చితత్వంతో కూడిన సమయాన్ని లెక్కించాక మొబైల్ కమాండ్ సెంటర్ నుంచి దాడి చేయాలని సంకేతం పంపగానే ఆయుధంలోని యంత్రాలు వాటి పని కానిస్తాయి. కేవలం ఒక గిగావాట్ శక్తిని విడుదల చేసే సామర్థ్యంగల ఒక ఆయుధం ద్వారా భూమికి సమీపంలోని ఉపగ్రహాలను నాశనం చేయడం సాధ్యమవుతుందని ఇప్పటికే పలు అధ్యయనాలు తేల్చాయి.

### కమ్యూనికేషన్ నిర్వీర్యమే ఉద్దేశం

మైక్రోవేవ్ ఆయుధాలు నిర్దేశిత లక్ష్యాలను పేల్చేసే బదులు శక్తివంతమైన ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్‌ను విడుదల చేయడం ద్వారా ఆయా లక్ష్యాల్లో ఉండే ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌లను దెబ్బతీస్తాయి. దీంతో ఉపగ్రహాల వంటి సమాచార వ్యవస్థల్లో గ్రౌండ్ సెంటర్లతో కమ్యూనికేషన్ నిలిచిపోతుంది. డ్రోన్ల వంటి చిన్న లక్ష్యాలపై ఈ తరహా ఆయుధాలు సమర్థంగా పనిచేసినట్లు ఇప్పటికే పలు ప్రయోగాల్లో తేలింది. అమెరికా ఎయిర్‌ఫోర్స్ రీసెర్చ్ ల్యాబ్ అభివృద్ధి చేసిన థోర్ (ద టాక్టికల్ హైపవర్ ఆపరేషనల్ రెస్పాండర్) కొన్ని వందల డ్రోన్లను ఏకకాలంలో నిర్వీర్యం చేయగలదు. అగ్రరాజ్యం గత నెలలోనే రష్యా లేదా చైనా శాటిలైట్ సిగ్నల్లను నిలువరించగల మెడోలాండ్స్ అనే జామర్ ఆయుధాన్ని సమకూర్చుకుంది. మరోవైపు యూకే సైతం డ్రాగన్‌ఫ్లై లేజర్ వెపన్‌ను అభివృద్ధి చేసింది. గాల్లో ఎగిరే డ్రోన్లను కూల్చేసే సామర్థ్యాన్ని దీనికి ఉంది. అలాగే ఏకంగా 1.5 కి.మీ. దూరం నుంచే ఒక నాణెం సైజులో ఉండే లక్ష్యాన్ని కూడా కచ్చితత్వంతో దాడి చేయగల సామర్థ్యం దీని సొంతం.